
జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 21, జనవరి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



ఉత్సాహంగా చంద్రబాబు

# దావోస్ పర్యటన

- తొలిరోజే పెట్టుబడిదారులతో వరుస సమావేశాలు
- ఘన స్వాగతం పలికిన ప్రవాసాంధ్రులు
- స్విస్ కంపెనీలతో భేటీ పెట్టుబడులకు ఆహ్వానం

జ్యూరిచ్: వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు దావోస్ వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం తొలిరోజు పర్యటనలో వరుసగా పెట్టుబడిదారులతో సమావేశాలు నిర్వహించారు. ముందుగా జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో స్విట్జర్లాండ్‌లోని భారత అంబాసిడర్ మృధుల్ కుమార్‌తో సమావేశమై రాష్ట్రానికి స్విట్జర్లాండ్ నుంచి పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు.

నెస్లే, ఏబీబీ, నోవార్టిస్ వంటి దిగ్గజ కంపెనీలతో సహా ఇప్పటివరకు 350కు పైగా స్విట్జర్లాండ్ కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెట్టాయని, మరిన్ని కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయని మృధుల్ కుమార్ వివరించారు. అయితే, ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మాస్యుటికల్స్, మెడికల్ డివైజ్‌లు, టెక్నికల్ టెక్స్‌టైల్స్, రైల్ కాంపోనెంట్ వంటి తయారీ రంగంలో విస్తృతంగా అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు.

ఏపీ, స్విట్జర్లాండ్ యూనివర్సిటీలు.. ఏపీలో ఏర్పాటు చేస్తున్న స్కిల్లింగ్, మిగతా.. 2లో

# ఇదెక్కడి 'న్యాయం' వెంకటేశా?

మహానాడు ఫోకస్

- వసతి-దర్శనాల్లో 'న్యాయవ్యవస్థ'కు మినహాయింపు ఎందుకు?
- అపరిమిత దర్శనాలు 'న్యాయమా'?
- టికెట్లు లేకుండానే ఉచిత దర్శన వసతి సౌకర్యాలా?
- పరివారానికి అపరిమిత అనుమతి 'న్యాయమా'?
- ఎమ్మెల్యే, ఎంపీలకు లేని సౌకర్యాలు వారికెందుకు?
- కోట్లాది రూపాయల 'రెవిన్యూ' బకాయిలు
- 2008 వరకూ 6 కోట్ల బకాయిలు
- ఎన్ని లేఖలు రాసినా సర్కారు నుంచి స్పందన శూన్యం
- వీపీఐల తిండి-వసతి ఖర్చు టీటీడీ ఖాతాలో ఎందుకు?
- గతంలో న్యాయవ్యవస్థతో అంటకాగిన జేఈఓలు
- వైసీపీ జమానాలో కోట్ల రూపాయల ఖరీదైన వాచీ బహుమతిగా ఇవ్వజూపిన వైనంపై ఓ జడ్జి ఆగ్రహం
- 'న్యాయవ్యవస్థ'కు ప్రత్యేకం ఎందుకు?
- న్యాయ, ఇన్‌కమ్‌టాక్స్‌కు ప్రత్యేకంగా ప్రొటోకాల్ అధికారులెందుకు?
- మీడియా ప్రతినిధులకూ లేఖల సౌకర్యం ఎందుకు?
- వారికి మిన హాయింపులు ఉన్నాయని టీటీడీ చట్టంలో చెప్పిందా?
- వెంకన్నకు అందరూ సమానం కాదా?
- వెంకన్న భక్తుల అసంతృప్తి






(మార్తి సుబ్రహ్మణ్యం)


అపదమొక్కుల వాడికి భక్తులందరూ సమానమే. ఆగర్భ శ్రీమంతుడి నుంచి కటిక దరిద్రుడి వరకూ వెంకన్నస్వామికి సమానమే. భక్తుల్లో పేద-ధనిక-పలుకుబడి అనే వర్గాలను విభించించి.. దర్శనం చేయిస్తున్నది పాలకులే తప్ప వెంకన్నకాదు. సాధారణ భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి దైవ దర్శనం చేసుకుంటే..అదే వీఐపీలు-సెలబ్రిటీలు స్పెషల్ దర్శనాలు, బ్రేక్ దర్శనాలతో నిమిషాలు-గంటల్లోనే దర్శనం చేసుకుని వస్తున్నారు. అసలు దైవదర్శనంలో, వీఐపీ-సామాన్య భక్తుల మధ్య పక్షపాతం ఎందుకు?

భక్తుల్లో ప్రోటోకాల్ భక్తులేమిటి? స్వామికి అందరూ సమానమైనప్పుడు ప్రజాప్రతినిధులు, ఉన్నతా ధికారులు న్యాయమూర్తుల ప్రత్యేకత ఏమిటి? ముఖ్యంగా న్యాయవ్యవస్థకు ఉన్న ప్రత్యేక వెసులుబాటు, సౌకర్యాలు ఎందుకు? సహజంగా ఆరుగురికే పరిమితమైన దర్శనం.. న్యాయవ్యవస్థకు మాత్రం ఎందుకు మినహాయింపు? ఎమ్మెల్యే, ఎంపీ, అధికారులే టికెట్లు తీసుకుని దర్శనం చేసుకుంటే.. న్యాయవ్యవస్థకు మాత్రం మినహాయింపు ఎందుకు? వీఐపీలను మేపుతున్న టీటీడీకి సర్కారు పెండింగ్ బకాయిలు ఎందుకు ఇవ్వదు? టీటీడీ వారిని ఉచితంగా ఎందుకు మేపాలి? ఇవీ ఇప్పుడు భక్తులు సంధిస్తున్న ప్రశ్నలు.

తిరుమల కొండపై కొలువుదీరిన స్వామివారికి భక్తులంతా సమానమే. కొండంత నమ్మకంతో ముడు పులు చెల్లించుకునేందుకు.. వేల కిలోమీటర్ల దూరం నుంచి వ్యయప్రయాసలోర్చి, చద్ది మూటకట్టుకుని వచ్చే సామాన్య భక్తులూ స్వామివారికి ప్రీతిపాత్రమే. ప్రత్యేక విమానాలు వేసుకుని వచ్చి, నిమిషాలు- గంటల్లో దర్శనం చేసుకునే వీఐపీలు, సెలబ్రిటీలూ స్వామికి ఇష్టమే.

మరి అలాంటప్పుడు దర్శనాల్లో పక్షపాతం ఎందుకు? సామాన్య భక్తుల దర్శనాలకు బ్రేక్ ఇచ్చి, డబ్బు-పలుకుబడి ఉన్న భక్తులకు దర్శనం చేయించే అధికారం బోర్డుకు ఎవరిచ్చారు? రోజూ 80 వేల మంది భక్తులు వచ్చే సందర్భంలో.. సుమారు నాలుగువేల మంది వీఐపీ భక్తులే వస్తుంటే, ఇక సామాన్య భక్తులకు సులభ దర్శనం ఎప్పుడవుతుంది? ఈ విధానాలకు పాతర వేసే ధైర్యం పాలకులకు లేదా? అసలు ఈ వీఐపి దర్శనాలను రద్దు చేయాలని అడిగే దమ్ము, ఒక్క పాలకమండలి సభ్యుడికయినా ఉందా? అన్నది భక్తుల ప్రశ్న.

ప్రధానంగా ప్రజాప్రతినిధుల కంటే న్యాయ వ్యవస్థకు అపరిమత దర్శనాలు కల్పించటంపై, భక్తుల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. సహజంగా బోర్డు సభ్యుల సహా ఎమ్మెల్యే, ఎంపీ, ఇతర వీఐపీల దర్శనాలు, వసతికి డబ్బులు వసూలు చేస్తుంటారు. బోర్డు సభ్యులకు సమావేశం ఉన్న రోజుల్లో మాత్రం, దర్శన-వసతి సౌకర్యాలు ఉచితం. మిగతా.. 2లో



# ఇక వాట్సాప్ పాలన

- త్వరలో వాట్సాప్ ద్వారా జనన, మరణ ధృవీకరణ పత్రాలు
- ముందుగా తెనాలీలో ప్రయోగాత్మక పరిశీలన
- డేటా ఇంటిగ్రేషన్ సహా సాంకేతిక సవాళ్లను పరిశీలించండి
- దీని ఫలితాలను బట్టి త్వరలో రాష్ట్ర వ్యాపంగా అమలు
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్
- వాట్సాప్ గవర్నెన్స్, ఏపీ సీఆర్ఎస్ అమలుపై ఆర్టీజీఎస్‌లో సమీక్ష

అమరావతి, మహానాడు: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాల కనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ సేవలు అందించనుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ తెలిపారు. ఇందులో భాగంగా వాట్సాప్ ద్వారా ప్రజలకు త్వరలోనే జనన, మరణ ధృవీకరణ పత్రాలు పొందే సదపాయం కూడా కల్పిస్తున్నామన్నారు. దీనికి సంబంధించిన కసరత్తులో భాగంగా ఈ నెలలోనే తెనాలీలో ప్రయోగాత్మకంగా ఈ ప్రక్రియను పరిశీలించనున్నట్లు వెల్లడించారు.

వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరులకు జనన, మరణ ధృవీకరణ పత్రాలు మిగతా.. 7లో




# లోకేష్ డీసీఎంపై ఎవరూ మాట్లాడవద్దు

- దానిని కూటమి నిర్ణయిస్తుంది
- ఎవరూ క్రమశిక్షణ దాటవద్దు
- మంత్రి భరత్‌పై బాబు ఆగ్రహం
- ఆ అంశానికి తెరదించాలని నేతలకు బాబు ఆదేశం
- నేతల నోటికి బాబు తాళం
- బాబును అభినందిస్తున్న సీనియర్లు

అమరావతి: యువమంత్రి నారా లోకేష్‌కు ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలంటూ ఇటీవలి కాలంలో తెరపైకి వచ్చిన వాదనపై పార్టీ అధినేత,సీఎం చంద్రబాబునాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనవసర వివాదాలు తీసుకు రాకుండా, ఎవరికి వారు మిగతా.. 2లో

# మళ్లీ జన్మ ఉంటే తెలుగుబిడ్డగానే పుడతా

- తెలుగు జాతిలో పుట్టడం అదృష్టంగా భావిస్తున్నా
- ఉద్యోగాలు చేయడం కాదు... ఇచ్చే స్థాయికి మనవాళ్లు ఎదగాలి
- రాష్ట్రాభివృద్ధిలో ఎన్ఆర్ఐల భాగస్వామ్యం అవసరం
- వర్క్‌ఫ్రం హెూం హబ్‌గా ఏపీని మార్చుతాం
- జ్యూరిచ్‌లో తెలుగు పారిశ్రామిక వేత్తల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



జ్యూరిచ్/స్విడ్జర్లాండ్ : 'నిత్య స్ఫూర్తి నిచ్చే తెలుగు జాతిలో పుట్టడం నా అదృష్టంగా భావిస్తున్నా. మళ్లీ జన్మంటూ ఉంటే తెలుగుబిడ్డగానే పుడతా. నేనెక్కడున్నా నా మనసు తెలుగు జాతి కోసమే తపనపడుతుంది' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన సీఎం చంద్రబాబు నాయుడు జ్యూరిచ్‌లో తెలుగు కమ్యూనిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్‌లో పాల్గొన్నారు. అనంతరం వారిని ఉద్దేశించి ప్రసంగించారు.


## మనవాళ్లకే అవకాశాలెక్కువ

'రాజకీయాల్లోకి వచ్చేందుకు యువతను ఎక్కువగా ప్రోత్సహించా. ఏ దేశమైనా యువత వల్లే అభివృద్ధి చెందుతుంది. యూరప్ లోని 12 దేశాల నుంచి ఈ సమావేశానికి మీరంతా వచ్చారు. గతంలో నేను ఇక్కడి ఎయిర్ పోర్టుకు వస్తే ఎవరూ ఉండేవారు కాదు. ఒకప్పుడు యూరప్‌లో తెలుగువారు ఉండేవారు కాదు. మన వాళ్లు చాలా తెలివైన వాళ్లు. ఎక్కడ అవకాశాలు అంటే అక్కడికి వెళ్తారు. ఊహించని అవకాశాలు భారతీయులకు వస్తాయి. అందులో తెలుగువారు అగ్రస్థానంలో ఉంటారు. యూరప్ మొత్తం వయసు సమస్యతో ఇబ్బంది పడుతోంది. ప్రపంచంలో మన వాళ్లకు ఎక్కువ అవకాశాలు వస్తున్నాయి. ప్రపంచంలో ఎన్నిదేశాలు ఉన్నాయో అన్ని చోట్ల భారతీయులు, తెలుగువారి ఆనవాళ్లు తప్పకుండా ఉంటున్నాయి.' అని సీఎం చంద్రబాబు అన్నారు. మిగతా.. 7లో

# రేవంత్.. 1,40,000 కోట్లు అప్పు చేసి ఏం పీకినవ్?

- దామరచర్లలో 4 వేల మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని కట్టాం
- దాన్ని అప్పు అంటారా? పెట్టుబడి అంటారా ?
- ఇది తెలంగాణ భవన్ కాదు తెలంగాణ జనతా గ్యారేజ్
- కాంగ్రెస్ నాయకుల వచ్చి బక్వాస్ బోగస్ మాటలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు

హైదరాబాద్, మహానాడు: తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ కార్మిక విభాగం డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు పాల్గొన్నారు. ఒక లక్షా నలభై వేల కోట్ల రూపాయల అప్పును ఒక్క సంవత్సరంలోనే చేసిన రేవంత్ రెడ్డి.. ఎక్కడైనా ఒక కొత్త ఇటికె అన్న పెట్టాడా? కొత్త పైప్ లైన్ వేశాడా ? కొత్త



కాలువ తవ్వించా? రైతుబంధు పెంచిండా? ఒక కార్మికుడికైనా లాభం చేసిండా? ఆడబిడ్డలకు 2500 రూపాయలు ఇచ్చిండా? ఆడబిడ్డల లగ్గానికి తులం బంగారం ఇచ్చిండా? చదువుకున్న పిల్లలకు స్కూటీ ఇచ్చిండా? ఇవన్నీ చేయకుండానే సంవత్సరంలో 1,40,000 కోట్ల రూపాయల అప్పు రేవంత్ రెడ్డి ఎలా చేసిండో తెలంగాణ ప్రజలు నిలదీయాలి. ఆ పైసలన్ని ఎక్కడికిపోయినయో అడగాలి. ప్రజలకు ఒక్క మేలు కూడా చేయని రేవంత్ రెడ్డి ఢిల్లీకి మాత్రం మూటల్ని మోసే పనిని నిజాయితీగా చేసిండు. తన పదవి కాపాడుకోవడం కోసం వేల కోట్ల రూపాయలను ఢిల్లీకి తరలించుకుపోయిండు. రేవంత్ రెడ్డికి చుక్కలు చూపించే నాయకులను ఎన్నుకోండి. కేసులకు భయపడొద్దు.

2014లో కాంగ్రెస్ వాళ్లు రాష్ట్రాన్ని మిగతా.. 7లో



# గ్రామ పంచాయతీ క్లస్టర్ వ్యవస్థకు కొత్త రూపు!

- ఆదాయ ప్రాతిపదికతతోపాటు జనాభా ప్రాతిపదికనను జోడించి కొత్త గ్రేడ్లు
- గ్రేడ్లు ఆధారంగా సిబ్బంది కేటాయింపు గ్రామ పంచాయతీ, సచివాలయ సిబ్బందితో సమన్వయం
- అధ్యయనం చేసి సిఫార్సులు చేసేందుకు కమిటీ ఏర్పాటు
- ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ సమీక్షలో నిర్ణయం

మంగళగిరి, మహానాడు: గ్రామీణ ప్రజలకు నిరంతరాయంగా పంచాయతీ సేవలు అందేలా చూడాలని, దీనికోసం సిబ్బంది లేమి సమస్యను అధిగమించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పంచాయతీరాజ్ అధికారులకు స్పష్టం చేశారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని గ్రామ పంచాయతీల క్లస్టర్ విధానంలో మార్పులు చేపట్టి, కొత్త మార్గదర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. గతంలో పంచాయతీల ఆదాయాన్ని ప్రాతిపదికగా తీసుకొని మాత్రమే చేపట్టిన క్లస్టర్ గ్రేడ్ల విభజన విధానానికి, నూతనంగా జనాభాను కూడా ప్రాతిపదికగా తీసుకొని పంచాయతీల క్లస్టర్ గ్రేడ్లు విభజించాలని సూచించారు. సిబ్బంది నియామకం విషయంలో హెచ్చుతగ్గులు లేకుండా, గ్రామ పంచాయతీల్లో సేవలు మిగతా.. 2లో




03

ఏపీలో వరల్డ్ క్లాస్ పీజీఏ గోల్ఫ్ సిటీ ఏర్పాటు!



06

రేవంత్-బాబు భేటీ



03

ఏపీ ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర వహిస్తున్న ప్రవాసాంధ్రులు!



06

భారీగా ఐపిఎస్‌ల బదిలీలు

# భారీగా ఐపిఎస్‌ల బదిలీలు

- 27 మంది ఐపిఎస్‌ల బదిలీలు
- వీఆర్‌లో ఉన్న ఐపిఎస్‌లకూ పోస్టింగులు
- సుబ్బారాయుడికి ఎర్రచందనం టాస్క్‌ఫూర్స్ ఎస్పీ పోస్టింగ్
- పవన్ కల్యాణ్ సిఫార్సుతో కాకినాడకు బిందుమాధవ్
- తిరుపతి ఎస్పీగా హర్షవర్ధన్
- వైసీపీ ముద్ర ఉన్న ఐపిఎస్‌లకు మళ్లీ పోస్టింగులు

అమరావతి: భారీగా ఐపీఎస్ అధికారులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బదిలీ చేసింది. మొత్తం 27 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.



27 మంది ఐపిఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో ఇటీవల తిరుపతిలో జరిగిన ఘటనకు బాధ్యుడిని చేస్తూ వీఆర్‌కు పంపిన సుబ్బారాయుడును, తిరుపతి ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ ఎస్పీగా నియమించింది. ఆయన బదిలీపై పార్టీలోనే వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో, ప్రభుత్వం దిద్దుబాటుకు దిగినట్లు కనిపించింది. ఇక కాకినాడ ఎస్పీగా ఉన్న విక్రాంత్‌పాటిల్‌పై ఉప ముఖ్యమంత్రి తరచూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో, ఆయన స్థానంలో పవన్ సూచన మేరకు కర్నూలు ఎస్పీని, కాకినాడకు బదిలీ చేశారు. ట్కవె సీపీ అధికారుగా విమర్శలు ఎదుర్కొని, వీఆర్‌లో ఉన్న పలువురు ఐపిఎస్‌లకు సైతం ప్రభుత్వం పోస్టింగులిచ్చింది.

జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 21, జనవరి 2025 ||

## గ్రామ పంచాయతీ క్లస్టర్ వ్యవస్థకు కొత్త రూపు!

మొదటి పేజీ తరువాయి..

నిరంతరాయంగా ప్రజలకు అందాలన్నారు.

పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులతో పవన్ తన క్యాంపు కార్యాలయంలో సోమవారం గ్రామ పంచాయతీల క్లస్టర్ గ్రేడ్ విభజనపై సమీక్ష చేశారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆదాయం ఎక్కువగా ఉన్న పంచాయతీల్లో జనాభా తక్కువగా ఉండి, ఆదాయం తక్కువగా ఉన్న పంచాయతీల్లో జనాభా ఎక్కువగా ఉండే పరిస్థితుల్లో పాత క్లస్టర్ వ్యవస్థ వల్ల సిబ్బంది నియామకం విషయంలో తలెత్తుతున్న ఇబ్బందులు ఈ సమీక్షలో ప్రస్తావనకు వచ్చాయి. గ్రామ పంచాయతీ, సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసుకొని కొత్త క్లస్టర్ గ్రేడ్ విభజన విధానంలో సిబ్బందిని నియమించుకోవడంపై చర్చించారు. ఈ విధానం చేయడం వల్ల మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాలు అమలు, ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణతో పాటు గ్రామ పంచాయతీల ప్రాథమిక బాధ్యత అయిన మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, అంతర్గత రోడ్ల నిర్మాణం, పారిశుద్ధ్య మెరుగుదలకు తగినంత మంది సిబ్బంది ఉంటారని, వీటిపై అధ్యయనం చేసి పంచాయతీల్లో పరిపాలన సులభతరం చేసేందుకు అవసరమైన సిఫార్సులు చేసేందుకు కమిటీ వేయాలని ఉప ముఖ్యమంత్రి నిర్ణయించారు.

కొత్త క్లస్టర్ విభజన, గ్రేడ్ కేటాయింపుపై ప్రభుత్వానికి ఈ కమిటీ సిఫార్సులు చేయనుంది. పంచాయతీరాజ్ శాఖ నుంచి నలుగురు ఉన్నతాధికారుల కమిటీ ఏర్పాటవుతుంది. జిల్లా యూనిట్ ప్రాతిపదికన 26 జిల్లాల్లో ఉన్న పంచాయతీల ఆదాయం, జనాభాను ప్రాతిపదికగా తీసుకొని కలెక్టర్లు ఇచ్చే నివేదికలను రాష్ట్ర కమిటీ పరిశీలించిన తర్వాత పంచాయతీల క్లస్టర్ గ్రేడ్లను ప్రభుత్వానికి నివేదిస్తుంది. గ్రేడ్ ఆధారంగా పంచాయతీ, సచివాలయ సిబ్బందిని పంపిణీ చేయడానికి మార్గదర్శకాలు రూపొందిస్తారు.





## ఉత్సాహంగా చంద్రబాబు దావోస్ పర్యటన

మొదటి పేజీ తరువాయి..

ఏఐ యూనివర్సిటీకి కలిసి పనిచేసేలా చూడాలని మృధుల్ కుమార్‌కు ముఖ్యమంత్రి చెప్పారు. వర్క్ ఫ్రం హోం విధానంలో స్విట్జర్లాండ్‌కు కావాల్సిన సేవలను అందించేందుకు అన్నిరంగాలకు చెందిన నైపుణ్య యువత ఏపీలో ఉన్నారని తెలిపారు.

### స్విట్జర్లాండ్ కంపెనీల సీఈవోలతో భేటీ

తమ భేటీ అనంతరం మృధుల్ కుమార్ స్విట్జర్లాండ్‌కు చెందిన నాలుగు ప్రముఖ సంస్థల సీఈవోలు, ఇతర ముఖ్యులను సీఎం చంద్రబాబుతో సమావేశపరిచారు. మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ అయిన 'స్విస్‌మెన్' సెక్రటరీ జనరల్ రౌల్ కెల్లర్, పాలిమర్ ప్రాసెసింగ్ రంగానికి చెందిన 'ఓర్లికాన్' సీఈవో మార్కస్ టకే, హై క్వాలిటీ ఇండిస్ట్రియల్ కాంపోనెంట్స్ అండ్ కస్టమ్ ఇంజినీర్డ్ సొల్యూషన్స్ సంస్థ అయిన 'ఆంగ్ట్స్ ఫిస్టర్' సీఈవో ఎరిచ్ స్మిడ్, టెక్స్‌టైల్స్ రంగానికి చెందిన 'స్విస్ టెక్స్‌టైల్స్' హెడ్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ ఎక్స్‌టెర్నల్ ఎఫైర్స్ జార్న్ వాన్ డెర్ క్రోన్‌కు రాష్ట్రంలో పెట్టుబడులకు గల విస్తృత అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. నైపుణ్యం కలిగిన మానవ వనరుల లభ్యతతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ప్రోత్సాహకాలను వినియోగించుకునేందుకు ఏపీకి రావాలని ఆహ్వానించారు.

### ఆంధ్రప్రదేశ్‌లో అంతులేని అవకాశాలు

రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు కానీ మాన్యుఫాక్చరింగ్ కోసం సౌకర్యాలు కల్పించడం, కీలక రంగాల్లో ఇన్నోవేషన్ కోసం ఏపీలోని యూనివర్సిటీలతో స్విస్ రీసెర్చ్ సంస్థలు కలిసి పనిచేయడం, ఇన్నోవేషన్ హబ్‌లు - ఇంక్యుబేటర్ల ఏర్పాటు, స్విస్ వెట్ తరహాలో రాష్ట్రంలో ప్లంబింగ్ ల్యాబ్‌ల ఏర్పాటుకు, శిక్షణ కార్యక్రమాలకు 'స్విస్‌మెన్' కంపెనీ ముందుకురావాలని ముఖ్యమంత్రి కోరారు.

రాష్ట్రంలో అడ్వాన్స్ కోటింగ్ సెంటర్ ఆవశ్యకత ఉందని, అలాగే ఆటోమోటివ్, ఏరోస్పేస్, ఎనర్జీ, టూలింగ్ రంగాల్లో అవకాశాలు ఉన్నాయని, పరిశోధన కోసం ఏఎం సెంటర్ నెలకొల్పవచ్చని... వీటిని 'ఓర్లికాన్' వినియోగించుకోవచ్చని చంద్రబాబు సూచించారు. అడ్వాన్స్డ్ సీలింగ్ సొల్యూషన్స్ ప్లాంట్, యాంటీవైబ్రేషన్ సిస్టమ్ ఫెసిలిటీని ఏర్పాటు చేయొచ్చని 'ఆంగ్ట్స్ ఫిస్టర్'కు తెలిపారు. ఏపీలోని టెక్స్‌టైల్ రంగంలో కాంట్రాక్ట్ మాన్యుఫాక్చరింగ్, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్, స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కోసం రావాల్సిందిగా 'స్విస్ టెక్స్‌టైల్స్'ను సీఎం ఆహ్వానించారు.

### జ్యూరిచ్‌లో అపూర్వ స్వాగతం

దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు హాజరయ్యేందుకు ముందుగా జ్యూరిచ్ వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, అధికారుల బృందానికి జ్యూరిచ్ విమానాశ్రయంలో అపూర్వ స్వాగతం లభించింది. యూరప్ టీడీపీ ఫోరం సభ్యులు, ప్రవాసాంధ్రులు పెద్దఎత్తున తరలివచ్చి ముఖ్యమంత్రి జ్యూరిచ్ రావడంపై తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కాసేపు వారితో ముచ్చటించి ఉత్సాహ పరిచారు.

### కలుసుకున్న ఇరు రాష్ట్రాల సీఎంలు

జ్యూరిచ్ విమానాశ్రయంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అనుకోకుండా కలుసుకున్నారు. ఒకరికి ఒకరు ఎదురుపడటంతో కాసేపు ఇరువురు కూర్చుని మాట్లాడుకున్నారు. రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్రాలకు వస్తున్న పెట్టుబడులపై ముఖ్యమంత్రుల మధ్య చర్చ జరిగింది.

## లోకేష్ డీసీఎంపై ఎవరూ మాట్లాడవద్దు

మొదటి పేజీ తరువాయి..

తమకు అప్పగించిన బాధ్యతలు నిర్వర్తించి, ఇక ఆ అంశానికి తెరదించాలని ఆదేశించారు. ఆ అంశాన్ని కూటమి నిర్ణయిస్తుందని, అందులో ఎవరూ జోక్యం చేసుకోవద్దని హెచ్చరించారు.

ఈ విషయంలో ఎవరికి వారు తమ వ్యక్తిగత అభిప్రాయాలతో పార్టీపై రుద్ది, మీడియాకు ఎక్కవద్దని ఆదేశించారు. కాగా దావోస్ పర్యటన సందర్భంగా తెలుగువారితో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి భరత్.. తన సమక్షంలోనే లోకేష్ సీఎం అవుతారంటూ చేసిన వ్యాఖ్యలపై చంద్రబాబునాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మనం ఇక్కడకు వచ్చిన సందర్భమేంటి? నువ్వు మాట్లాడుతోంది ఏమిటి? అనవసర వ్యాఖ్యలు చేసి సమస్యలు తీసుకురావద్దని మందలించినట్లు సమాచారం. ఇకపై లోకేష్‌కు ఉప ముఖ్యమంత్రి డిమాండ్‌ను ఎవరూ ప్రస్తావించవద్దని బాబు ఆదేశించారు.

కాగా కూటమిలో మనస్పర్థలకు కారణమవుతున్న ఈ అంశానికి తెరదించినందుకు, సీనియర్ నేతలు చంద్రబాబును అభినందిస్తున్నారు. నిజానికి ఎమ్మెల్సీ శ్రీనివాసరెడ్డి తన సమక్షంలోనే చేసిన వ్యాఖ్యలను, అదే వేదికపై మందలిస్తే ఈ సమస్య వచ్చేది కాదని, ఎందుకనో బాబు దానిని సీరియస్‌గా తీసుకున్నట్లు లేదని చెబుతున్నారు. లేకపోతే ప్రతి చిన్న విషయాన్ని నిశితంగా గమనించే చంద్రబాబు, ఆరోజు ఎందువల్లనో అంతగా పట్టించుకోనట్లు కనిపించిందని విశ్లేషిస్తున్నారు. కూటమిలో చర్చించి నిర్ణయం తీసుకుంటే అసలు ఎలాంటి సమస్య ఉండదని, చివరకు చంద్రబాబు సైతం అదే స్పష్టం చేయడం ద్వారా.. ఇటు తమ పార్టీ, అటు జనసేన నేతల నోటికి తాళం వేసినట్లయిందని వ్యాఖ్యానిస్తున్నారు.

## భారీగా ఐపీఎస్‌ల బదిలీలు

మొదటి పేజీ తరువాయి..

1. పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు చైర్మన్‌గా అడిషనల్ డీజీపీ (గ్రేహౌండ్స్, ఆక్టోపస్) రాజీవ్ కుమార్ మీనా
2. అడిషనల్ డీజీపీ (లా అండ్ ఆర్డర్)గా ఎన్.మధుసూదనరెడ్డి
3. ఐజీ (ఆపరేషన్స్)గా లా అండ్ ఆర్డర్ ఐజీ సీహెచ్.శ్రీకాంత్. టెక్నికల్ సర్వీసెస్ ఐజీగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు
4. ఏపీపీ ఐజీ/డైరెక్టర్‌గా ఆర్.జయలక్ష్మి
5. పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న ఐజీ జి.పాలరాజును ఫోరెన్సిక్ ల్యాబ్ డైరెక్టర్‌గా నియమించారు.
6. ఏపీఎస్పీ బెటాలియన్ల ఐజీగా బి.రాజకుమారి
7. కాకినాడ ఎస్పీగా ఉన్న విక్రాంత్ పాటిల్ ను కర్నూలు జిల్లా ఎస్పీగా బదిలీ చేశారు.
8. తిరుపతి ఎస్పీగా హర్షవర్ధన్ రాజు
9. సీఐడీ ఎస్పీగా శ్రీధర్
10. సీఐడీ, ఎస్ సీఆర్ బీ ఎస్పీగా పరమేశ్వర్ రెడ్డి
11. ఎల్.సుబ్బారాయుడిని తిరుపతి ఎర్రచందనం యాంటీ స్మగ్లింగ్ టాస్క్ ఫోర్స్ ఎస్పీగా నియమించారు.
12. ఇంటెలిజెన్స్ డీఐజీ ఫకీరప్ప కాగినెల్లిని ఏపీఎస్పీ బెటాలియన్స్ డీఐజీగా బదిలీ
13. పీటీవో డీఐజీగా సత్యఏసుబాబు
14. గ్రేహౌండ్స్ డీఐజీగా బాబూజీ అట్టాడ
15. కాకినాడ జిల్లా ఎస్పీగా బిందుమాధవ్
16. ఏపీఎస్పీ 3వ బెటాలియన్ (కాకినాడ) కమాండెంట్ ఎం.దీపికను ఏపీఎస్పీ 2వ బెటాలియన్ (కర్నూలు) కమాండెంట్ గా బదిలీ
17. మానవ హక్కులు-న్యాయపరమైన అంశాలు, సమన్వయ విభాగం ఎస్పీగా కేవీఎస్‌వీ సుబ్బారెడ్డి
18. సీఐడీ, ఎస్ సీఆర్బీ ఎస్పీగా పి.పరమేశ్వర్ రెడ్డి
19. సీఐడీ ఎస్పీగా ఎస్.శ్రీధర్
20. అల్లూరి జిల్లా అదనపు ఎస్పీ (అడ్మినిస్ట్రేషన్)గా ధీరజ్ కునుబిల్లి
21. అల్లూరి జిల్లా అదనపు ఎస్పీ (ఆపరేషన్స్)గా జగదీశ్ అడహళ్లి
22. ఇంటెలిజెన్స్ ఎస్పీ జె.రామ్మోహన్ రావును తిరిగి అదే పోస్టులో కొనసాగింపు
23. సీఐడీ ఎస్పీ ఎన్.శ్రీదేవి రావును తిరిగి అదే పోస్టులో కొనసాగింపు
24. కడప జిల్లా ఎస్పీగా ఇ.జి. అశోక్ కుమార్
25. ఇంటెలిజెన్స్ ఎస్పీ ఏ.రమాదేవిని అదే పోస్టులో కొనసాగింపు
26. విజయవాడ డీసీపీ (అడ్మినిస్ట్రేషన్)గా కేజీవీ సరిత
27. సీఐడీ ఎస్పీ కె.చక్రవర్తిని అదే పోస్టులో కొనసాగింపు

# ఇదెక్కడి 'న్యాయం' వెంకటేశా?

మొదటి పేజీ తరువాయి..

మిగిలిన రోజుల్లో వారు సైతం టికెట్లు కొనాల్సిందే. వారు కూడా తమతో కేవలం ఐదుగురుని మాత్రమే వెంట తీసుకునివెళ్లవచ్చు. అది కూడా ఒక్కోసారి జేఈఓలు వెంటనే అనుమతించరు. ఇటీవల బోర్డు సభ్యుడు జంగా కృష్ణమూర్తికే, ఇలాంటి చేదు అనుభవం ఎదురైన విషయం తెలిసిందే.

కానీ న్యాయవ్యవస్థకు సంబంధించిన వ్యక్తులకు మాత్రం.. ఈ విషయంలో పూర్తి మినహాయింపు ఇవ్వడంపై అటు బోర్డు సభ్యులు, ఇటు సామాన్య భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రొటోకాల్‌లో ఉన్న వారు కాకుండా, మిగిలిన వారికి ఇలాంటి మినహాయింపు ఇవ్వడంపై అభ్యంతరం వ్యక్తమవుతోంది. న్యాయవ్యవస్థలో ప్రొటోకాల్ ఉన్న వారికి మాత్రమే, టీటీడీ దర్శన-వసతి సౌకర్యాలు సమకూరుస్తుంది. తర్వాత ఆ బిల్లులను రెవిన్యూ శాఖకు పంపిస్తుంటుంది. దానిని ఆ శాఖ చెల్లించాల్సి ఉంటుంది. ఇదీ పద్ధతి.

కానీ న్యాయవ్యవస్థలోని అందరికీ ఈ ఉచిత సౌకర్యం కల్పించటంపైనే అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. పైగా వారి వెంట వచ్చే పరివారం మొత్తానికి, ఉచిత సేవలు కల్పించడం ఏమిటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అసలు న్యాయవ్యవస్థ ప్రముఖలకు దర్శనాలు కల్పించేందుకు, ఒక ప్రొటోకాల్ అధికారినే కొండ కింద నియమించడమే ఆశ్చర్యం. మరి ఇది అధికారికమా? అనధికారికమో తెలియదు. ఆదాయపన్ను శాఖ సైతం ఒక ప్రొటోకాల్ అధికారిని నియమించడం మరో ఆశ్చర్యం.

వీరంతా తమ విభాగానికి చెందిన ఉన్నతాధికారులు తిరుమల దర్శనానికి వచ్చిన సందర్భంలో.. తమ విభాగం నుంచి ఇంతమంది అధికారులు, ఫలానారోజు దర్శనానికి వస్తున్నందున వారికి దర్శన-వసతి సౌకర్యాలు కల్పించాలంటూ, టీటీడీ జేఈఓకు లేఖ రాస్తుంటారు. వీరికి అక్కడ అదే డ్యూటీ. ఇంకో విచిత్రమేమిటంటే.. అసలు ఎలాంటి అధికారాలు లేని మీడియా సంస్థల ప్రతినిధులు సైతం.. తమ యాజమాన్యానికి చెందిన వారు ఫలానా రోజు దర్శనానికి వస్తున్నందున, వారికి వసతి-దర్శన సౌకర్యాలు ఇవ్వాలంటూ లేఖ ఇవ్వడం! ఈవిధంగా లేఖలు రాస్తే దానిని ఆమోదించాలన్న చట్టం టీటీడీలో ఎక్కడుందో అధికారులకే తెలియాలంటున్నారు.

కాగా దర్శనానికి వచ్చే న్యాయ్యవ్యవస్థకు చెందిన ప్రముఖులకు.. టికెట్లు లేకుండానే ఉచిత దర్శనం కల్పిస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. వారికి ఖరీదైన కాటేజీలు కేటాయిస్తుంటారు. అక్కడే టీటీడీ ఖర్చుతో వారికి భోజనాలు కూడా ఏర్పాటుచేస్తుంటారు. వాస్తవానికి ప్రొటోకాల్ ఉన్న వీఐపీలకు పద్మావతి ప్రాంతంలో ఉంటేనే, వారికి ఉచిత భోజన-వసతి సౌకర్యం కల్పించాలన్న నిబంధన ఉంది. గతంలో ప్రధాని, ముఖ్యమంత్రి, కేంద్రమంత్రులు, మంత్రులు, హైకోర్టు-సుప్రీంకోర్టు జడ్జిలు అక్కడే ఉండేవారు.

ఇప్పుడు వారంతా పద్మావతికి బదులు.. కొండపై పారిశ్రామికవేత్తలు పెంట్‌హౌస్‌లపై నిర్మించిన గెస్టుహౌస్‌లలో ఉంటున్నారు. ఇటీవల తిరుమల వచ్చిన ప్రధాని సైతం ఒక ప్రైవేటు గెస్ట్‌హౌస్‌లో బస చేయడం, ఓ నిదర్శనమని భక్తులు గుర్తు చేస్తున్నారు. వాటిని టీటీడీ స్వాధీనం చేసుకోకపోవడానికి ప్రధాన కారణం, ఈ మొహమాటమేనంటున్నారు.

నిజానికి కొండపై ఎవరికీ సొంత ఆస్తులు ఉండవు. కానీ పారిశ్రామికవేత్తలు, పలుకుబడి ఉన్న వారికి మాత్రం పెంట్‌హౌస్‌లపై.. సొంత గెస్టు హౌసులు నిర్మించుకునే సౌకర్యాన్ని, గత ధర్మారెడ్డి జమానా కల్పించింది. వారు ఆ గెస్టుహౌసులను తమ పలుకుబడి పెంచుకునేందుకు.. అన్ని వ్యవస్థలకు చెందిన ప్రముఖులకు, తిరుమల వచ్చినప్పుడు కేటాయిస్తుంటారు. ఒకరకంగా ఇది బడా పారిశ్రామికవేత్తల పలుకుబడి విస్తరించుకునేందుకు, నాటి జేఈఓ ధర్మారెడ్డి ఇచ్చిన వెసులుబాటన్న విమర్శలు అప్పట్లోనే వినిపించాయి.

అయితే ధర్మారెడ్డి హయాంలో రూపొందించి ఆ నిబంధన మార్చి, వాటిని టీటీడీ స్వాధీనం చేసుకునే అధికారాన్ని.. బీఆర్ నాయుడు సారథ్యంలోని పాలకమండలి, ఎందుకు వినియోగించుకోవడం లేదన్నది భక్తుల ప్రశ్న. ముఖ్యంగా కొండపై కాటేజీలో 13 గదులు తన సొంత ఖర్చుతో నిర్మిస్తానని లేఖ రాసి, సగంలో ఆగిన నిర్మాణాన్ని పూర్తి చేసిన ఓ చానెల్ యజమాని.. ఆ తర్వాత తాను కూడా మిగిలిన వారి మాదిరిగానే.. 12 గదులు తన సొంత ఖర్చుతో నిర్మించినందున, మిగిలిన ఒక ఫ్లోర్‌లో పెంట్‌హౌస్ నిర్మించుకుని, దానిని తానే నిర్వహించుకునే సౌకర్యం కల్పించాలని లేఖ రాశారు. దానికి బోర్డు అంగీకారం తెలిపింది. ఆ రకంగా ఆయన టీటీడీకి ఇప్పటివరకూ 5 కోట్లు చెల్లించాల్సి ఉందని చెబుతున్నారు. దీనిపై ప్రస్తుత బోర్డు సభ్యులు ఎందుకు మౌనంగా ఉన్నారన్నది ప్రశ్న.

అయితే న్యాయవ్యవస్థ సహా వీవీఐపిల భోజన-వసతి సౌకర్యాన్ని తొలుత టీటీడీనే భరిస్తుంది. అంటే వారి వెంట వచ్చే వారికి భోజన సౌకర్యానికయ్యే ఖర్చంతా టీటీడీ భరిస్తుందన్న మాట. ఆ బిల్లులలను అధికారులు ఈఓకు పంపితే, ఆయన వాటిని ఆమోదిస్తారు. ఈఓ సంతకం చేసిన ఆ బిల్లులను రెవిన్యూ శాఖకు పంపిస్తారు. రెవిన్యూ శాఖ వాటిని టీటీడీకి చెల్లించాలి. ఇదీ వీఐపీల విషయంలో టీటీడీ అనుసరించే విధానం.

కానీ రెవిన్యూ శాఖ మాత్రం.. ఆ బిల్లులు చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టడంతో, ఆ భారమంతా టీటీడీనే భరించాల్సి వస్తోందని టీటీ డీ సభ్యుడొకరు వ్యాఖ్యానించారు. 'బోర్డు సభ్యులమైతే మేమే డబ్బులు చెల్లించి కాటేజీలు తీసుకుని, భోజనం చేస్తుంటే.. న్యాయవ్యవస్థ సహా ఇతరులకు ఆ వెసులుబాటు ఎందుకు? వారు కూడా తమ లాంటి భక్తులే అయినప్పుడు వారి నుంచి కూడా తమ మాదిరిగానే వెంటనే డబ్బులు ఎందుకు వసూలు చేయర'ని ఆయన ప్రశ్నించారు.

కేవలం 2008 వరకూ ఇలాంటి పెండి ంగ్ బిల్లులు, ఆరుకోట్ల రూపాయల వరకూ ఉన్నట్లు ఓ మాజీ సభ్యుడు వెల్లడించారు. తమ హయాంలో రెవిన్యూ శాఖ 6 కోట్ల రూపాయల పెండింగ్ ఉండేదని, వాటిని చెల్లించాలని టీటీడీ బోర్డు లేఖ రాసినా రెవిన్యూ శాఖ నుంచి చలనం ఉండేది కాదన్నారు. రెవిన్యూ అధికారిని పిలిచి అడిగితే.. మాకు బడ్జెట్ ఎక్కడ ఉంటుంది సార్? మేం కూడా ప్రభుత్వానికి పంపించాం. రాగానే చెల్లిస్తామని చెప్పేవారని వివరించారు.

అప్పుడే ఆరు కోట్ల రూపాయల పెండింగ్ ఉంటే, ఇప్పుడు ఇంకెంత ఉందో ఊహించుకోవచ్చని ఆయన వ్యాఖ్యానించారు. బోర్డులో ఉండేది అధికార పార్టీ వారే కాబట్టి, ఈ విషయంలో వారు కూడా ప్రభుత్వంలో ఉన్నవారిని ఇబ్బందిపెట్టరని విశ్లేషించారు.

అంటే దీన్ని బట్టి టీటీడీ.. న్యాయవ్యవస్థ సహా వీఐపీలందరికీ ఉచిత సేవలు అందిస్తుందని స్పష్టమవుతోంది. భక్తుల సొమ్ముతో నడిచే టీటీడీ.. ఈ విధంగా మరొకరి సోకుకు ఉపయోగించడమంటే, తమ డబ్బు దుర్వినియోగం చేసినట్లేనని భక్తులు స్పష్టం చేస్తున్నారు.

ఎలాగూ రెవిన్యూ శాఖ టీటీడీకి రీఇంబర్స్‌మెంట్ చేయడం లేదు కాబట్టి.. ఆ విధానం ఎత్తేసి, తమ మాదిరిగానే డబ్బులు పెట్టి టికెట్లు కొని, గెస్టుహౌసులకు సైతం అప్పుడే డబ్బులు చెల్లించే విధానం ఎందుకు తీసుకురారు? వారికి ఈ మినహాయింపు ఎందుకు? దేవుడికి అంతా సమానమైనప్పుడు.. వీఐపీలకు మినహాయింపు-వెసులుబాటు ఎందుకన్నది భక్తుల ప్రశ్న.

అయితే.. న్యాయవ్యవస్థ సహా వీఐపీలకు ఇచ్చే గౌరవం, ప్రభుత్వం నుంచి వచ్చే సూచనల బట్టి ఉంటాయని అధికారులు చెబుతున్నారు. స్టేట్‌గెస్ట్‌లుగా గుర్తించిన వారికి ప్రభుత్వమే భోజన-వసతి-దర్శన సౌకర్యాలు కల్పిస్తుందని, న్యాయవ్యవస్థకు చెందిన చాలామంది డబ్బు చెల్లిస్తారని వివరించారు.

ఎవరి నుంచి డబ్బులు తీసుకోవాలి అనే అంశంపై, ప్రొటోకాల్ అధికారి స్పష్టత ఇస్తారని చెబుతున్నారు. అయితే వారి వెంట వచ్చే పరివారం అనుమతి విషయంలో మాత్రం, సహజంగా చూసీచూడనట్లు వెళతారంటున్నారు. న్యాయవ్యవస్థ కాబట్టి.. ఆ గౌరవం-భయంతో గట్టిగా అడి గే సాహ సం చేయరని అధికారులు చెబుతున్నారు.

నిబంధనల ప్రకారం.. స్టేట్‌గెస్ట్, ప్రొటోకాల్ ఉన్న వీఐపీల కుటుంబసభ్యులకు మాత్రమే పద్మావతి గెస్ట్‌హౌస్‌లో ఉచిత దర్శనం కల్పిసార్తు. వారి వెంట వచ్చే పీఏలు, ఇతర వ్యక్తిగత సిబ్బంది, గన్‌మెన్లు, బంధుమిత్రులకు మాత్రం డబ్బులు చెల్లించాల్సిందే. సహజంగా మంత్రులు తమ బంధుమిత్రులు, పరివారంతో తిరుమల వెళ్లినప్పుడు, ఆ ఏర్పాట్లన్నీ ఆ జిల్లాకు చెందిన ఆయా శాఖల అధికారులే చూసుకుంటారు కాబట్టి, మంత్రుల జేబుల నుంచి ఖర్చుండదు.

అయితే న్యాయవ్యవస్థకు చెందిన వారితో వచ్చే పరివారానికి సైతం, ఉచిత సేవలు అందిస్తున్నారన్న విమర్శలపై దిద్దుబాటుకు దిగాల్సి ఉంది. అసలు న్యాయవ్యవస్థకు చెందిన ప్రముఖులే ముందుకొచ్చి.. తమకు ఉచిత దర్శన-వసతి సౌకర్యాలు అవసరం లేదని, తాము డబ్బు చెల్లించే దర్శనం చేసుకుంటామని నిర్ణయం తీసుకుంటే, భ క్తులు హర్షిస్తారన్న సూచన వ్యక్తమవుతోంది.

గతంలో జేఈఓలు నాటి సీఎం జగన్ అవసరాల కోసం టీటీడీని, న్యాయవ్యవస్థ కోసం వినియోగించారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. న్యాయవ్యవస్థలోని ప్రముఖులకు దగ్గరుండి మరీ దర్శనాలు చేయించడం, వారికి ఖరీదైన కాటేజీలు కేటాయించడ ం, వారు సిఫార్సు చేసిన వారికి దర్శనాలు చేయించటం ద్వారా.. న్యాయవ్యవస్థలోని ప్రముఖులకు బాగా దగ్గరయ్యారన్న విమర్శ ఉండేది.

ఆ కారణంతోనే న్యాయవ్యవస్థ సహా పీఎంఓ, కేంద్రమంత్రులు, వివిధ హోదాల్లోని ప్రముఖులకు వ్యక్తిగతంగా దగ్గరయ్యారన్న విమర్శలు తెలిసిందే.

జగన్ హయాంలో.. ఎంపి విజయసాయిరెడ్డి స్వయంగా కేంద్రమంత్రులు, ఇతర ప్రముఖుల వద్దకు వెళ్లి టీటీడీ బోర్డు సభ్యులను సిఫార్సు చేయాలని కోరిన వైనం అప్పట్లో మీడియాలో వచ్చిన విషయం తెలిసిందే. కాంగ్రెస్, వైసీపీ హయాంలో చైర్మన్లుగా పనిచేసిన కొందరు.. లడ్డూ ప్రసాదాలు, క్యాలెండర్లను భారీస్థాయిలో ఢిల్లీకి తీసుకునివెళ్లేవారు. వాటిని ఢిల్లీలోని పీఎంఓ, కేంద్రమంత్రులు, న్యాయవ్యవస్థ, ఆదాయపన్నుశాఖ, ఈడీ, సీబీఐ, ఇతర పారిశ్రామికవేత్తలకు స్వయంగా వెళ్లి అందించి.. తిరుమల లడ్డును, తమ మార్కెటింగ్ కోసం వాడుకుంటున్నారంటూ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి.

చివరకు వీఐపీల ఇళ్లలో జరిగే పెళ్లిళ్లకు టీడీపీ వేదపండితులను, విమానాల్లో పంపించేవారు. ఆ పరిచయాలు అడ్డుపెట్టుకుని, తమ ప్రయోజనాలు నెరవేర్చుకునేవారు. అంటే వెంకన్నను అడ్డుపెట్టుకుని, తమను తాము మార్కెటింగ్ చేసుకుంటున్నారన్నమాట.

ఒకరకంగా ఒక సీఎం కంటే జేఈఓ పవర్‌ఫుల్ అన్న ప్రచారం చాలాకాలం నుంచి ఉన్నదే. ధర్మారెడ్డి ఏఈఓగా ఉన్నప్పుడు ఆయన చెప్పిందే శాసనంగా ఉండేది. సీనియర్ మంత్రులు సైతం ధర్మారెడ్డికి భయపడేవారు.

జగన్ సైతం ఎవరినీ లెక్కచేయాల్సిన అవసరం లేదన్న స్పష్టమైన ఆదేశాలివ్వడమే దానికి కారణం. నాటి ఎంపి రఘురామకృష్ణంరాజును గుంటూరు నుంచి సికింద్రాబాద్ మిలటరీ ఆసుపత్రికి తీసుకువెళుతున్న సందర్భంలో.. ఒక జేఈఓ సికింద్రాబాద్ మిలటరీ ఆసుపత్రి వర్గాలపై ఆయన బ్యాచ్‌మేట్ ద్వారా ప్రభావం చూపే ప్రయత్నం చేశారని, స్వయంగా రాజునే ఆరోపించిన విషయం తెలిసిందే.

కాగా జగన్ హయాంలో ఒక జడ్జి ఇంట్లో జరిగిన పెళ్లికి హాజరైన టీటీడీ ప్రముఖులు, వైసీపీ ఎంపి ఆయనకు 2 కోట్ల రూపాయల ఖరీదైన డైమండ్ వాచీ బహుమతిగా ఇచ్చేందుకు ప్రయత్నించగా.. అందుకాయన నిరాకరించి.. వారిని మందలించారన్న వార్తలు అప్పట్లో మీడియాలో వచ్చిన విషయం తెలిసిందే.

అంటే దీన్నిబట్టి న్యాయవ్యవస్థలోని ప్రముఖులను ప్రసన్నం చేసుకునేందుకే.. అధికారులు తిరుమల వచ్చినప్పుడు, వారిపట్ల వినయ విధేయతలు ప్రదర్శిస్తారని స్పష్టమవుతోందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. లేకపోతే టీటీడీ ప్రముఖులను న్యాయవ్యవస్థ ప్రముఖులు, తమ ఇళ్లలో జరిగే శుభకార్యాలకు ఎందుకు పిలుస్తారు? అన్న ప్రశ్నలు భక్తకోటి నుంచి వినిపిస్తున్నాయి.

### దటీజ్.. కలిదిండి!

ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్తు శాఖ మంత్రితోపాటు, టీటీడీ చైర్మన్‌గా పనిచేసిన కలిదిండి రామచంద్రరాజు గొప్పతనాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవలసిందే. రాజకీయాల్లో అజాతశత్రువు, వివాదరహితుడు, అత్యంత నిజాయితీపరుడిగా పేరున్న కలిదిండి మంత్రి హోదాలో తిరుమల వెళ్లినప్పుడు.. టికెట్లు, వసతి, భోజనానికి తన సొంత డబ్బు చెల్లించేవారు. నిజానికి మంత్రిగా ఆయనకు, కుటుంబానికి ప్రొటోకాల్ ఉన్నప్పటికీ రాజుగారు ఏనాడూ వాటిని వాడుకున్న దాఖలాలు లేవు.

పర్యటనలలో చివరకు ఆయన వెంట వచ్చే పీఎస్, గన్‌మెన్లు, కాన్వాయ్ సిబ్బందికి సైతం, ఆయనే తన సొంత డబ్బు చెల్లించేవారు. టీటీడీ చైర్మన్‌గా పనిచేసిన ఆయన, తొలిసారి మంత్రి హోదాలో తిరుమల వెళ్లినప్పుడు టీటీడీ అధికారులు శాలువా, పూలదండ, ప్రసాదంతో సత్కరించారు. వెంటనే ఆయన అప్పట్లో తన పీఎస్‌గా పనిచేసిన సుబ్బరాజును పిలిచి, జేబు నుంచి నోట్ల కట్ట ఇచ్చి వాటిని హుండీలో వేసిరమ్మని ఆదేశించారు.


'ఇదంతా భక్తులు స్వామివారిపై భక్తితో-నమ్మకంతో ఇచ్చిన డబ్బులతో చేస్తున్న ఖర్చులు. కాబట్టి స్వామివారి నుంచి మనం ఐదుపైసలు కూడా ఉచితంగా తీసుకోవద్దు. ఇదంతా ఆయన డబ్బే. మనం ఆయన డబ్బును ఆయనకే ఇస్తున్నాం' అని అధికారులతో వ్యాఖ్యానించారు. ఆ విధంగా తనకు ప్రొటోకాల్ ఉన్నప్పటికీ, దానిని వినియోగించుకోకుండా, దర్శనం టికెట్లు-వసతికి సొంత డబ్బు చెల్లించే కలిదిండి రాజుగారి లాంటి నిజమైన భక్తులు ఈరోజు ఎందరున్నారు? డాబు-దర్పం అధికార హోదాలను అడ్డుపెట్టుకుని.. ఉచిత దర్శనాలను ప్రతిష్ఠగా భావించే ఈరోజుల్లో, కలిదిండి వంటి మహోన్నతులు కనిపిస్తారనుకోవడం అత్యాశ అవుతుందేమో?!

## పెమ్మసాని చొరవ..

- జీజీహెచ్ సర్వీస్ బ్లాక్ నిర్మాణానికి మార్గం సుగమం
- ఆరు నెలలుగా పెమ్మసాని కృషికి దాతల స్పందన
- రూ.10 కోట్లతో సర్వీస్ బ్లాక్, ఇతర అభివృద్ధి పనులకు జీవో జారీ
- రూ.5 కోట్లను అందించిన దాత తులసి రామచంద్రప్రభు



**గుంటూరు, మహానాడు:** పేదల ఆరోగ్యానికి అండగా నిలిచేందుకు గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖల కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చేసిన కృషి ఫలించింది. స్థానిక ప్రభుత్వాస్పత్రిని రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వంతో పాటు దాతలను భాగస్వామ్యం చేయాలనే ఆయన ఆశయం సాకారం అవుతోంది. ప్రభుత్వాస్పత్రి నిర్మాణాల్లో అత్యంత కీలకమైన సర్వీస్ బ్లాక్ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు అనుమతులిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవోను సోమవారం జారీ చేసింది. గత ప్రభుత్వ అమసర్థత కారణంగా సర్వీసు బ్లాక్ నిర్మాణంలో కాంట్రాక్ట్ సంస్థ ఒప్పందం విలువకు వ్యతిరేకంగా రూ.3,12,44,549 విలువైన పనులు నిలిపివేసింది. తాజాగా సెంట్రల్ కిచెన్, హాస్పిటల్ కోసం సర్వీస్ బ్లాక్ నిర్మాణం, గుంటూరులోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో దుకాణాలు, మెకనైజ్డ్ లాండ్రీ, ఎంఆర్డీ, సీఎస్ఎస్‌డీ కోసం రూ.10 కోట్లతో పనులు చేపట్టేలా జీవో చేపట్టనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. సర్వీస్ బ్లాక్ లో పూర్తి ఫర్నీచర్, జి౦4 స్ట్రక్చర్ ను తమ సొంత ఖర్చులతో నిర్మాణం చేపడతామని తులసి రామచంద్ర ప్రభు పెమ్మసానికి కొద్ది కాలం క్రితం వివరించారు. కేంద్ర మంత్రి ద్వారా విషయం తెలుసుకున్నాక, సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం సర్వీస్ బ్లాక్ కు "తులసీ రామచంద్ర ప్రభు" పెట్టేందుకు అంగీకరించింది. మిగిలిన పనులు నిర్మాణాన్ని హైదరాబాద్ కు చెందిన సంస్థకు కాంట్రాక్ట్ బాధ్యతలు అప్పగించింది. దీనిపై కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లాతోపాటు మిగిలిన ప్రాంతాలకు సంజీవనిగా ఉన్న జీజీహెచ్ నిర్మాణంలో ఇది కీలక ఘట్టమని, తాము గడిచిన ఆరు నెలలుగా నిర్వహించిన సమీక్షల ద్వారా, తమ కృషి ఫలించినందుకు సంతోషంగా ఉందని పేర్కొన్నారు.




దావోస్‌లో ఆంధ్రప్రదేశ్ లాంజ్‌ను ప్రారంభించిన మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.

డిజిటల్ న్యూస్ పేపర్

మంగళవారం 21, జనవరి 2025

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 3,21,041

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్





మార్చి 1న ప్రారంభమైన మన మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న మా అభిమాన పాఠకుల అనుబంధానికి వందనం



సీనియర్ జర్నలిస్ట్
మార్తి సుబ్రమణ్యం
సంపాదక సారథ్యంలో





బోడెపూడి సుబ్బారావు (BSR)
సారథ్యంలో








## ఏపీలో వరల్డ్ క్లాస్ పీజీఏ గోల్ఫ్ సిటీ ఏర్పాటు!

- మంత్రి లోకేష్‌ను కలిసిన స్టోన్ క్రాఫ్ట్ ప్రతినిధులు
- 15రోజుల్లోనే అనుమతులు మంజూరుచేస్తామని హామీ

దావోస్/జ్యూరిచ్: ఆంధ్రప్రదేశ్‌లో ప్రొఫెషనల్ గోల్ఫ్ అసోసియేషన్ ఆఫ్ అమెరికా(పీజీఏ) – ప్రామాణిక గోల్ఫ్ సిటీ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాల్సిందిగా రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్టోన్ క్రాఫ్ట్ గ్రూప్ ప్రతినిధులను కోరారు. వరల్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు హాజరయ్యేందుకు జ్యూరిచ్ వెళ్లిన మంత్రి తో స్టోన్ క్రాఫ్ట్ గ్రూపు స్ట్రాటజిక్ గ్లోబల్ అడ్వయిజర్ ఫణి శ్రీపాద, సంస్థ ప్రతినిధులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఫణి శ్రీపాద మాట్లాడుతూ... ప్రతిపాదిత ప్రపంచ స్థాయి గోల్ఫ్ సిటీని ఏపీలో ఏర్పాటైతే రాష్ట్రంలో పర్యాటకంతో పాటు ఆర్థికాభివృద్ధి చెందడమేగాక ప్రపంచ క్రీడా గమ్యస్థానంగా ఏపీ మారుతుందని అన్నారు. ప్రధాన నగరాల్లో ప్రణాళికాబద్ధమైన పీజీఏ-బ్రాండెడ్ గోల్ఫ్ కోర్సులను ప్రారంభించేందుకు భారతీయ కంపెనీలతో తాము భాగస్వామ్యం కలిగి ఉన్నట్టు చెప్పారు.

2007లో స్థాపితమైన స్టోన్ క్రాఫ్ట్ గ్రూప్ ఉడ్స్ శంషాబాద్ ప్రాజెక్టులో 153వృక్షజాతులకు చెందిన 4.5 లక్షల చెట్లతో అతిపెద్ద మియావాకీ ఫారెస్టును సృష్టించిందని తెలిపారు. పర్యావరణ సహిత లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్టలలో తమ సంస్థ ప్రత్యేకత కలిగి ఉందని చెప్పారు. శంషాబాద్ ప్రాజెక్ట్ విస్తరణ, గోవా వుడ్స్ ప్రాజెక్ట్, పీజీఏ-బ్రాండెడ్ గోల్ఫ్ సిటీ ఏర్పాటు తమ సంస్థ భవిష్యత్ లక్ష్యాలుగా వారు వివరించారు. తాము పీజీఏ కొలాబరేషన్ తో గోల్ఫ్ సిటీ ఏర్పాటు చేస్తున్నందున ఆ సంస్థ గోల్ఫ్ నిపుణులను ధ్రువీకరించడమేగాక ప్రధాన టోర్నమెంట్లను నిర్వహిస్తుందని తెలిపారు. పీజీఏకు ప్రపంచవ్యాప్తంగా 14 దేశాలలో 17 బ్రాండెడ్ ప్రాపర్టీలు ఉన్నాయి. దాదాపు 29వేల మంది సభ్యులను కలిగి ఉండగా, వారు 60 దేశాలలో గోల్ఫ్ పరిశ్రమలో వివిధ హోదాల్లో పనిచేస్తున్నారని చెప్పారు.

ఈ సందర్భంగా మంత్రి లోకేష్ స్పందిస్తూ ఏపీ రాజధాని అమరావతి శరవేగంగా అభివృద్ధి చెందుతూ ప్రపంచస్థాయి నగరం రూపుదిద్దుకుంటోందని తెలిపారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలను అమలుచేయడమేగాక దేశంలోని మరేరాష్ట్రంలో లేనివిధంగా ప్రోత్సహకాలను అందజేస్తోందని చెప్పారు. పూర్తిస్థాయి బ్లూప్రింట్ తో వస్తే 15రోజుల్లో ఏపీ ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు అన్ని అనుమతులు మంజూరు చేస్తుందని తెలిపారు.


## మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు ఘన సన్మానం

రామచంద్రపురం : రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, కృష్ణాజిల్లా ఇన్చార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను రామచంద్రపురం నియోజకవర్గంలోని పలువురు దళిత నాయకులు సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు రవ్వా భూషణం మాట్లాడుతూ కృష్ణ జిల్లాలోని ఎమ్మెల్యేలను, ఎంపీలను, అధికారులును, కూటమి నాయకులను సమన్వయ పరచి కృష్ణాజిల్లాను ప్రగతి పథంలో నడిపిస్తున్న రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించటం రాష్ట్ర ప్రజలకు, రామచంద్రపురం నియోజవర్గ ప్రజలకు గర్వ కారణం అన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో, జిల్లాలోని అధికారులు, రాజకీయ నాయకులును సమన్వయం చేసుకుంటూ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో కృష్ణాజిల్లాను నిలిపినందుకు మంత్రి సుభాష్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసలు దక్కటం, ఆయన కష్టానికి నిదర్శనం అన్నారు. అనంతరం దళిత నాయకులు రవ్వా భూషణం ఆధ్వర్యంలో మంత్రి సుభాష్‌ను అభినందించి, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ దళిత నాయకులు రవ్వా భూషణం, ద్రాక్షారామ



పంచాయతీ సర్పంచ్ అరుణ్, పిల్లి నాగు, మేడిశెట్టి వాడపల్లి తోట వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.





## మిర్చి ధర పతనం!

- 'గుంటూరు' రైతన్న కుదేలు
- ఆసియాలోనే అతిపెద్ద మిర్చి మార్కెట్ యార్డులో కన్నీళ్ళు

గుంటూరు, మహానాడు: మిర్చి రైతుకు ప్రకృతి సహకరించినా గిట్టుబాటు ధర దక్కలేదు. దీంతో అసియాలోనే అతిపెద్ద మిర్చి యార్డు అయిన గుంటూరులో రైతన్న కన్నీటిపర్యంతమవుతున్నాడు. కాలం కలిసి వచ్చినప్పుడు కూడా పండిన పంటకు ధరలు లేకపోవడంతో రైతులు కుదేలైపోతున్నారు. ప్రధానంగా గత ఏడాది కన్నా పంటదిగుబడి నేడు ఎక్కువగా రావడం ఒకవంతైతే... ఎగుమతులు లేకపోవడం పిడుగుపాటైంది. దీంతో ధర పతనావస్థకు చేరుకుంది.

మరీ ముఖ్యంగా గతంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో గుంటూరు , కృష్ణా, ప్రకాశం జిల్లాలలో మిర్చి పంట సాగు ఎక్కువగా ఉండేది. కానీ నేడు తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాలో మార్కెట్ యార్డ్ స్థాపించి, ముఖ్యమైన పంటగా మిర్చికి ప్రాధాన్యం ఇవ్వడం గుంటూరులో పరిస్థితికి ఒక కారణంగా నిపుణులు చెబుతున్నారు. పంటను పండించే రైతుకు కూలీల రేట్లు విపరీతంగా పెరగడం, ఎరువులు ధరలూ ఆకాశంలో ఉండటంతో పంటను పండించడానికి ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తుంది.పండిన పంటను మార్కెట్ యార్డులో అమ్ముకోవడానికి వస్తే ఇక్కడా కూడా కాటా రేట్లు, ముఠా కూలి రేట్లు విపరీతంగా పెరిగిపోయాయని రైతన్న ఆవేదన చెందుతున్నాడు.

మరోపక్క వాహనాలలో మార్కెట్ యార్డుకు తీసుకురావడానికి వేలాది రూపాయలు వెచ్చించాల్సి వస్తుంది. తమిళనాడు, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల్లో సైతం మిర్చి పంటను పండించడానికి తహతహలాడుతున్నారు. ఇదీ ఒక కారణంగా ఉంటుందంటున్నారు. పండిన పంటను సరైన కాలంలో అమ్ముకోకపోతే తీవ్రంగా నష్టపోవడం ఖాయమని రైతులు ఆందోళన చెందుతున్నారు.

పండిన పంటను శీతల గిడ్డంగులలో దాచుకోవడానికి పోతే అక్కడా కూడా అద్దెల పేరుతో మోతమోగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శీతల గిడ్డంగుల పేరుతో రైతన్నల ఫేక్ ఆధార్, పాస్ పుస్తకాలు పెట్టి నకిలీ రుణాల పేరుతో టోకరా వేయడం పరిపాటిగా మారిందని, ఇప్పటికైనా గత ప్రభుత్వ హయాంలో దగా పడ్డ రైతన్నకు పాలక ప్రభుత్వం న్యాయం చేయాలని రైతు కుటుంబాలు కోరుతున్నాయి.

## తక్షణమే ప్రజా సమస్యలను పరిష్కరించాలి

- త్వరలో అన్ని చెరువులకు నీటి నింపుతాం.
- పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలం తహసీల్దార్ కార్యాలయంలో ప్రజాదర్బార్‌ను నిర్వహించిన మంత్రి సవిత

సోమందేపల్లి: తక్షణమే ప్రజా సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు సవిత సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సోమందేపల్లి మండల కేంద్రంలో





సోమవారం తహసీల్దార్ వారి కార్యాలయంలో మంత్రి ప్రజాదర్బార్ ను నిర్వహించారు. ఇందులో భాగంగా పలువురు ప్రజలు, నాయకుల నుంచి పలురకాల అర్జీలను మంత్రి స్వీకరించారు. అక్కడికక్కడే పరిష్కరించాల్సిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో సుపరిపాలన దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ప్రజాదర్బార్ లో వచ్చిన సమస్యలను ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఆలస్యం చేయకుండా సమస్యలను సకాలంలో పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

ఆరు నెలల్లోనే సిసి రోడ్లు డ్రైనేజీలు గోకులం షెడ్లు తో పాటు మరెన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం. ఉచిత గ్యాస్ సిలిండర్ ఇచ్చాం ఇచ్చిన మాట ప్రకారం 4000 పెన్షన్లు పెంచాం అన్న క్యాంటీన్లు ఓపెన్ చేసాం త్వరలోనే తల్లికి వందనం ,మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం,రైతు భరోసా , కొత్త రేషన్ కార్డులుతో పాటు ,కొత్త పెన్షన్లు, ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలు మంజూరు చేస్తామని అన్నారు.








## ఏపీ ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర వహిస్తున్న ప్రవాసాంధ్రులు!

- గత ఏడాది దేశంలోనే అత్యధికంగా రూ.40వేల కోట్ల రెమిటెన్స్
- బ్రాండ్ సిబిఎన్‌తో ఎపికి తరలి వస్తున్న ప్రముఖ కంపెనీలు
- యూరప్ దేశాల్లో అవకాశాల కోసం ఎక్స్ పోర్ట్/ఇంపోర్ట్ సెల్ ఏర్పాటు
- తెలుగు డయాస్పోరా ఆత్మీయ సమావేశంలో మంత్రి నారా లోకేష్



దావోస్ /జ్యూరిచ్: రాష్ట్రంతో భావోద్వేగ బంధంతో పాటు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థలో ప్రవాసాంధ్రులు కీలక పాత్ర వహిస్తున్నారని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. 2023 ఆర్ బిఐ డేటా ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్ఆర్ఐల ద్వారా భారతదేశంలోనే అత్యధికంగా 40,000 కోట్లకు పైగా రెమిటెన్స్‌లను అందుకుందని అన్నారు. జ్యూరిచ్ లో తెలుగు డయాస్పోరా ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... నా దృష్టిలో మీరు ఎన్ఆర్ఐ లు నాన్ రెసిడెంట్ ఇండియన్స్ కాదు... అంటే మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. తెలుగు ప్రవాసాంధ్రులు ఎక్కడ నివసిస్తున్నారనే దానితో సంబంధం లేకుండా తెలుగుదేశం పార్టీకి, ప్రభుత్వానికి అండగా నిలుస్తున్నారు.

ఎపిలో ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లినప్పుడు, అక్రమ అరెస్టులు జరిగినప్పుడు ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో మీరు భారీఎత్తున చేపట్టిన నిరసనలను యావత్ భారతదేశం చూసింది. ఎన్ఆర్ఐలపై మాకు ప్రేమాభిమానాలు ఉన్నాయి. అందుకే గత ఎన్నికల్లో నలుగుర్ని ప్రవాసాంధ్రులను ఎమ్మెల్యేలను చేయడమేగాక, మరికొందరికి నామినేటెడ్ పదవులు కూడా ఇచ్చాం.

### ప్రపంచాన్ని ఏలే సత్తా తెలుగువారిదే

ఇక్కడ పరిస్థితులు చూస్తే నేను జ్యూరిచ్ లో ఉన్నానా, జువ్వలపాలెంలో ఉన్నానా అన్న అనుమానం కలుగుతోంది. జ్యూరిచ్ లో ఇంతమంది తెలుగువారిని ఒకేచోట కలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది. ప్రపంచాన్ని ఏలే సత్తా తెలుగువారికి మాత్రమే ఉంది. తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది విశ్వవిఖ్యాత స్వర్గీయ నందమూరి తారకరామారావు.

తెలుగువారిని ప్రపంచపటంలో నిలబెట్టింది మన విజనరీ చంద్రన్న. ఆనాడు విజన్ – 2020 అంటే ఎగతాళి చేశారు.

ఇప్పుడు నాడు ఆయన చెప్పిన ప్రతి మాట నిజమైంది. న్యూయార్క్ లో చేతిలో ఫైల్... వెనక ఆఫీసర్లు... ఆ ఫోటో గుర్తుందా...మొదటిసారి సిఎం అయినపుడు మన చంద్రన్న యువతకు ఉద్యోగాలు కల్పించాలి, పెట్టుబడులు తేవాలని విదేశాల్లో పర్యటించేవారు. దాని ఫలితమే ఈరోజు మీరు చూస్తున్న హైదరాబాద్. ఇప్పుడు బుల్లెట్ ట్రైన్ కంటే ఎక్కువ స్పీడ్ తో ఆయన మళ్లీ పరుగెడుతున్నారు, మమ్మల్ని పరుగెత్తిస్తున్నారు. ఎన్నికల ముందు 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాం.

దేశంలో ఏ రాజకీయ పార్టీ ఇన్ని ఉద్యోగాలు కల్పిస్తామని ధైర్యంగా చెప్పలేదు, మేము చెప్పాం. మీ రాష్ట్రానికి ఎందుకు రావాలి అని అడిగితే నేను ఒకటే చెబుతున్నా... మా బ్రాండ్ సిబిఎన్ అని. సిబిఎన్ పేరు చెప్పగానే ప్రపంచంలో ఏ కంపెనీ గేట్లు అయినా తెరుచుకుంటాయి. దట్ ఈజ్ ద పవర్ ఆఫ్ సిబిఎన్. చంద్రబాబునాయుడు ఒక పారిశ్రామికవేత్త అనే విషయం చాలామందికి తెలియదు. నాలుగు కంపెనీలను స్థాపించి మూడు ఫెయిలయ్యాక, హెరిటేజ్ విషయంలో సక్సెస్ అయ్యారు.

### తెలుగువారు ముందుండాలన్నదే చంద్రబాబు లక్ష్యం

బాబుగారిని అరెస్టు చేసి జైలులో పెట్టినపుడు కూడా ఆయన ఎక్కడా అధైర్య పడలేదు. జీవితంలో ఆటుపోట్లు ఉంటాయి, నమ్ముకున్న సిద్ధాంతం కోసం పోరాడితే అంతిమంగా విజయం లభిస్తుందనడానికి చంద్రబాబు గారే ఉదాహరణ. గత ఎన్నికల్లో కలసికట్టుగా పోరాడి 94శాతం సీట్లు సాధించాం. గత అయిదేళ్లలో అమరావతి ఉద్యమం కొనసాగించాం. ఉక్రెయిన్ లో తెలుగువారినకి సురక్షితంగా తెచ్చాం. పార్టీ ఆఫీసులో ఎంపవర్ మెంట్ సెంటర్ ఏర్పాటుచేసి ట్రైనింగ్ ఇచ్చాం.

నేను హెచ్ఆర్ డి మంత్రి అయ్యాక ఓంక్యాప్ ను ప్రక్షాళన చేయాలని నిర్ణయించాం. ఓవర్ సీస్ లో బ్లూకాలర్ జాబ్స్ కోసం ఒకప్పుడు చంద్రబాబుగారే ఓంక్యాప్ ను ప్రారంభించారు. తెలుగువారు ఎక్కడున్నా నెం.1గా ఉండాలన్నదే చంద్రబాబు లక్ష్యం. చంద్రబాబు గారితో పనిచేయడం అంత తేలికైన పనికాదు.

ఎన్నికల సమయంలో ప్రవాసాంధ్రులు సెలవుపెట్టి భారత్ కు వచ్చి కూటమి విజయానికి కృషిచేశారు. అదే స్ఫూర్తితో రాష్ట్ర పునర్నిర్మాణానికి పనిచేయాల్సి ఉంది. కలసికట్టుగా పనిచేసి అయిదేళ్లలో ప్రపంచానికి ఎపి అంటే ఏమిటో చేసి చూపిద్దాం. చట్టాలను ఉల్లంఘించిన వారిపై చర్యలకు వెనకాడం. రెడ్ బుక్ పని మొదలైంది, పూర్తిచేసే బాధ్యత నాది.

### విద్య, ఉద్యోగం, నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి

విద్య, ఉద్యోగం, నైపుణ్యాలు దశాబ్దాలుగా తెలుగువారిని విదేశాలకు వలసవెళ్లి స్థిరపడేలా చేశాయి. ప్రస్తుతం చంద్రబాబు గారి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం ఈ మూడింటిని పునర్నిర్మించడం, ఆధునీకరించడంపై దృష్టిసారించింది. దీనివల్ల మన రాష్ట్ర యువత భవిష్యత్తులో వెలుపలకు వలస వెళ్లకుండా సొంతగడ్డపైనే సేవలందించాలన్నది మా అభిమతం. కొన్ని సంవత్సరాల క్రితం మేం బ్రెయిన్ డ్రైన్ పై ఆందోళన చెందాం. ఇప్పుడు నైపుణ్యాభివృద్ధితో బ్రెయిన్ గెయిన్ చేసే దిశగా ప్రయత్నాలు చేస్తున్నాం.

భారత్ కు చెందిన ప్రవాసుల్లోని నైపుణ్యాలను గుర్తించిన పలు బహుళజాతి సంస్థలు నేడు ఎన్ఆర్ఐలను తమ సంస్థల్లో కీలక పదవుల్లో నియమించేందుకు ఆసక్తిచూపుతున్నాయి. అలాగే భారత్ లోని ఎంఎన్ సిలు గల్ఫ్, యూరప్ లో నివసిస్తున్న ఎన్ఆర్ఐ నిపుణులను రిక్రూట్ చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి.

తెలుగు సమాజానికి అవకాశాలను విస్తరించేందుకు అవసరమైన నెట్ వర్క్ ఏర్పాటులో ఎపి ఎన్ఆర్ టి చురుగ్గా పనిచేస్తోంది. గతంలో మన ప్రాంతానికి ఐటి రంగ విద్యావంతులను యుఎస్ఎ, ఇతర నైపుణ్యం గల కార్మికులను గల్ఫ్ దేశాలు ఆకర్షించేవి. ఇటీవల కాలంలో యూరప్ దేశాల్లో ఐటి, స్కిల్డ్ వర్కర్స్ కు పెద్దఎత్తున డిమాండ్ ఏర్పడుతోంది. ఈ అవకాశాలను మనం సద్వినియోగం చేసుకోవాలి.

### ఓంక్యాప్ ను పునర్నిర్మిస్తున్నాం

జపాన్, జర్మనీ వంటి దేశాల్లో ఉద్యోగావకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఎన్నికల సమయంలో రాబోయే అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీకి మేం కట్టుబడి ఉన్నాం. ఇందులో భాగంగా విదేశీ ఉద్యోగావకాశాల కోసం ఓమ్‌క్యాప్‌ను పునర్నిర్మిస్తున్నాం. దేశం వెలుపల మరిన్ని ఉద్యోగాలు పొందడానికి యువతకు నైపుణ్యం శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. రాబోయే రోజుల్లో భారత్, ఐరోపా దేశాల మధ్య వాణిజ్యం ఏడాదికి లక్షకోట్ల రూపాయలకు పైగా ఉంటుందని ఒక అంచనా.

అయితే ఇప్పటివరకు ఎన్ఆర్ టిలు కేవలం వృత్తినిపుణులుగా మాత్రమే మిగిలిపోవడంతో వ్యాపార కార్యకలాపాలను ప్రయోజనాలను పొందలేకపోయారు. యూరప్ లో వాణిజ్య విధానాలు, లాజిస్టిక్ వంటి అంశాలను తెలుసుకొని అవకాశాలను అందిపుచ్చుకునేందుకు తెలుగు ప్రవాసులు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు.

తెలుగు ప్రవాసులకు తగిన సహాయ, సహకారాలు అందించేందుకు ఎపి ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ సంయుక్తంగా ఎక్స్ పోర్ట్/ఇంపోర్ట్ సెల్ ను ఏర్పాటు చేయబోతున్నాయి. యూరప్ లో అవకాశాలను ప్రవాసాంధ్రులు సద్వినియోగం చేసుకునేందుకు అవసరమైన వనరులను ఎక్స్ పోర్ట్/ఇంపోర్ట్ సెల్ అందుబాటులోకి తెస్తుందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

4

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 21, జనవరి 2025 ||

## అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు ఇస్తాం

- ప్రతీ వ్యక్తికి 6 కిలోల రేషన్ సన్నబియ్యం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్: కొత్త రేషన్ విషయంలో ప్రతిపక్షాల దుష్ప్రచారం చేస్తున్నారు. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తాం. రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరం జరుగుతుంది. ఆహార భద్రత చట్టం తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే. ప్రస్తుతం 90లక్షల కార్డులు, 2 కోట్ల 80 వేల మంది ఉన్నారు. బి ఆర్ ఎస్ పదేళ్ల పాలనలో 40వేలు మాత్రమే రేషన్ కార్డులు ఇచ్చారు.

కొత్త, పాత ప్రక్రియ పూర్తి అయ్యాక 40 లక్షల మంది రేషన్ లబ్ధి జరుగుతుందని మా అంచనా. రేషన్ కార్డుల ప్రక్రియ పూర్తి కాగానే ప్రతీ వ్యక్తికి 6 కిలోల రేషన్ కూడా సన్నబియ్యం ఇవ్వబోతున్నాం. సన్న బియ్యం పంపిణీ వల్ల 11వేల భారం ప్రభుత్వం పై పడుతుంది. ప్రజా పాలన, ప్రజా వాణిలో వచ్చిన దరఖాస్తులు పరిశీలన చేస్తున్నాం. లిస్ట్‌లో పేర్లు రాని వాళ్ళు ప్రజావాణి, గ్రామ సభల్లో దరఖాస్తులు చేసుకోవాలి. హరీష్ రావు దుర్మార్గపు మాటలు మాట్లాడుతున్నారు. అప్పుడు బిఆర్ఎస్ మోసం చేసింది. ఇప్పుడు మేము చేస్తుంటే అడ్డుకుంటున్నారు.



## కర్తవ్యపథ్ భారత ఆర్మీ 'డేర్ డెవిల్స్' వరల్డ్ రికార్డు

భారత ఆర్మీకి చెందిన 'డేర్ డెవిల్స్' సరికొత్త రికార్డు నెలకొల్పింది. కదిలే మోటార్ బైక్లపై హ్యూమన్ పిరమిడ్తో వరల్డ్ రికార్డు నమోదు చేసింది. ఢిల్లీలోని కర్తవ్యపథ్ డేర్డెవిల్స్ ఈ అసాధారణ ఘనతను సాధించింది. 20.4 అడుగుల ఎత్తులో నిర్వహించిన ఈ ఫీట్లో మొత్తం 40 మంది పాల్గొన్నారు. 7 మోటార్ వాహనాలపై నిలబడి కర్తవ్యపథ్ లోని విజయ్ చౌక్ నుంచి ఇండియా గేట్ వరకు 2 కిలోమీటర్ల మేర రైడ్ కొనసాగించారు.



## అంగరంగ వైభవంగా శ్రీ భీమేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు నిర్వహిద్దాం

- మంత్రి సుభాష్
- 4 సభ్యులతో వైదిక కమిటీ ఏర్పాటు

ద్రాక్షారామం: శ్రీ మాణిక్యంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం ద్రాక్షారామంలో వచ్చేనెల ఫిబ్రవరి 8 నుంచి 14 వరకు జరుగు శ్రీ స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవాలపై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, దేవస్థాన కార్యనిర్వహణాధికారి సహాయ కమిషనర్ అల్లు వెంకట దుర్గా భవాని ఆధ్వర్యంలో అర్చకులు, వేద పండితులు, అభిషేక పురోహితులు, చండీ పారాయణదారులు, ఆలయ సిబ్బంది, భక్తులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో నలుగురు దేవస్థాన సభ్యులకు వైదిక కమిటీ ఏర్పాటు చేసి ఉన్నారు. ఈ కమిటీ దేవస్థానంలో జరిగే ప్రతి వైదిక కార్యక్రమంలో ముహూర్తములు, విధి విధానాలను నిర్ణయిస్తారని కార్యనిర్వాహణాధికారిణి తెలియజేస్తున్నారు. ఎన్నడూ జరగ నటువంటి విధముగా అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవాలు జరపాలని మంత్రి సుభాష్ ఆదేశించారు. అనంతరం రథంను బయటకు తీసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం , ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత ఫోటోలను మార్ఫింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేసిన తెలంగాణ జాగృతి మహిళా విభాగం

హైదరాబాద్: పసుపు బోర్డు విషయంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఫోటోలను మార్ఫింగ్ చేసి “X” అనే సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేసిన @AravindAnnaArmy అనే హ్యాండిల్




తో పాటు దీని వెనక ఉన్న వాళ్లపై కేసు నమోదు చేయాలని తెలంగాణ జాగృతి మహిళా విభాగం సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

ఈ మేరకు సోమవారం నాడు మేడ్చల్ జిల్లా తెలంగాణ జాగృతి మహిళా అధ్యక్షురాలు, కార్పొరేటర్ లలిత యాదవ్ ఆధ్వర్యంలో పలువురు సైబర్ క్రైమ్ పోలీసులను కలిసి ఫిర్యాదు పత్రాన్ని అందించారు.

ఫోటోలు మార్ఫింగ్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఒక రాజకీయ పార్టీ సంబంధించిన కీలక నాయకుడి ఆర్మీ అంటూ సోషల్ మీడియాలో విచ్చలవిడిగా అసత్య ప్రచారాలు చేస్తుండడమే కాకుండా ఫోటోను మార్ఫింగ్ చేస్తున్నారని పేర్కొన్నారు.

ఫిర్యాదు చేసిన వారిలో జాగృతి నాయకులు వాసగొని శోభ గౌడ్, బండారి లావణ్య, స్వప్న రెడ్డి, సింగిరెడ్డి విమల రెడ్డి, శ్రీలత, మహేశ్వరి, రత్న, పెంటమ్మ, తదితరులు ఉన్నారు.

## తిరుమలలో శ్రీవారి భక్తులకు మసాలా వడలు

తిరుమల, మహానాడు:దశ్రీవారి భక్తులకు వడ్డించే అన్నప్రసాదం మెనూలో అదనంగా మరో ఐటమ్ పెంచాలని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో కొత్తగా మసాలా వడలు వడ్డించాలని నిర్ణయించారు. ట్రయల్ రన్లో భాగంగా నేడు 5వేల మసాలా వడలను భక్తులకు వడ్డించారు. ఉల్లి, వెల్లుల్లి లేకుండానే ఈమసాలా వడలు తయారు చేశారు.త్వరలోనే కొత్త మెనూను టీటీడీ చైర్మన్ ప్రారంభించనున్నారు.



## సదరన్ జోనల్ కౌన్సిల్ ముసాయిదా అజెండా అంశాలపై సిఎస్ సమీక్ష

అమరావతి: త్వరలో జరగనున్న సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశానికి సంబంధించిన ముసాయిదా అజెండా అంశాలపై సోమవారం రాష్ట్ర సచివాలయంలో సంబంధిత శాఖల అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్షించారు.ప్రధానంగా రాష్ట్ర విభజన సంబంధించి వివిధ పెండింగ్ అంశాలపై జోనల్ కౌన్సిల్ సమావేశం దృష్టికి తీసుకువెళ్ళి చర్చించేందుకు వీలుగా తీసుకోవాల్సిన చర్యలపై ఆయన అధికారులతో సమీక్షించారు.

ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలోని షెడ్యూల్ 13లో పేర్కొన్న విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక కారిడార్, విశాఖ పట్నం, విజయవాడ,తిరుపతి విమానాశ్రయాల విస్తరణ,అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అప్ గ్రేడ్ చేయడం, అమరావతి, రాజధానితో ర్యాపిడ్ రైల్ కనక్టవిటీ ఏర్పాటు వంటి అంశాల్లో ఇప్పటి వరకూ జరిగిన అభివృద్ధి తదుపరి తీసుకోవాల్సిన చర్యలు వంటి అంశాలపై సమీక్షించారు.అదే విధంగా ఉత్తరాంధ్ర,రాయలసీమకు చెందిన 7 వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి కేంద్రం నుండి సాయం ఇప్పటి వరకూ అందిన సహాయం ఇంకా రావాల్సిన నిధులు అంశాలపై చర్చించారు. రిసోర్సు గ్యాప్ ఫండింగ్ కింద కేంద్రం నుండి అందిన నిధులు ఇంకా అందాల్సిన నిధులపై కూడా సిఎస్ విజయానంద్ అధికారులతో చర్చించారు.

విభజన చట్టంలో పేర్కొన్న విధంగా ఢిల్లీలోని ఎపి భవన్ విభజన,వివిధ కేంద్ర విద్యా తదితర సంస్థలు ఏర్పాటు,అమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్రం నుండి అందుతున్న సహాయం తదితర అంశాలపై సమీక్షించి పూర్తి స్థాయిలో అప్ డేటెడ్ సమాచారాన్ని అందివ్వాలని సిఎస్ విజయానంద్ అధికారులను ఆదేశించారు.ఇంకా సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో లేవనెత్తాల్సిన వివిధ అంశాలపై



తగిన నివేదికలు సమర్పించాలని సిఎస్ ఆదేశించారు.

ఈ సమావేశంలో ఎస్ఆర్సి కార్యదర్శి ఎస్.బాల సుబ్రహ్మణ్యం, ఐఅండ్ఐ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్,హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్,అదనపు డిజిపి ఆర్కె మీనా,టిఆర్అండ్బి ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే,ఐజి కోఆర్డినేషన్ యం.రవి ప్రకాశ్,న్యాయ శాఖ కార్యదర్శి ప్రతిభా దేవి,విపత్తుల నిర్వహణ సంస్థ డైరెక్టర్ ఆర్.కూర్మనాథ్, తదితర అధికారులు పాల్గొన్నారు.

ఎపి భవన్ రెసిడెంట్ కమిషనర్ లవ్ అగర్వాల్, వ్యవసాయ,వైద్య ఆరోగ్యశాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు బి.రాజశేఖర్, యం.టి. కృష్ణ బాబు, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా,పౌరసరఫరాల శాఖ కమీషనర్ వీరపాండ్యన్,ఆర్థిక శాఖ కార్యదర్శి జానకి తదితరులు వర్చువల్ గా పాల్గొన్నారు.

## రైతు భరోసా ఎగ్గొట్టే ప్రయత్నం


- కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవీప్రసాద్

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ నల్గొండ జిల్లాలో చేపట్టిన రైతు ధర్నా కార్యక్రమానికి ప్రభుత్వం అడ్డు చెప్పడం సరికాదు. ఉద్యమ సమయంలోను, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత అనేక సందర్భాలలో క్లాక్ టవర్ వద్ద అన్ని వర్గాలు ఆందోళన చేసిన విషయం కాంగ్రెస్ మంత్రులు మరిచిపోయారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా ఇక్కడే దీక్ష చేసిన విషయం గుర్తు పెట్టుకోవాలి.

రైతు భరోసా ఎకరానికి 15000 వేలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఏడాది పాటు ఎలాంటి సహాయం చేయని ప్రభుత్వం ఎకరానికి 12000 కు తగ్గించి రైతులను దగా చేస్తున్నది, రుణ మాఫీ, బోనస్ విషయంలో రైతులకు కోతలు విధించినట్లు గానే రైతు భరోసా కొంత మందికి ఇచ్చి,వ్యవసాయ యోగ్య పేర ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారు, ఇలాంటి విధానాలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న రైతుల ధర్నా కార్యక్రమంలో వేలాది మంది పాల్గొనడం ప్రభుత్వంలో ప్రకంపనలు



సృష్టిస్తున్నాయి. ఏడవ గ్యారెంటీ గా ఇచ్చిన ప్రజాస్వామ్య పరిరక్షణ హామీ తుంగలో తొక్కి రాష్ట్రం లో హామీలు అమలు చెయ్యి అని అడిగిన ప్రజల పై అక్రమ నిర్బంధాలు కేసు నమోదు చేసి భావ ప్రకటన స్వేచ్ఛను హ రిస్తున్నారు,చివరకు అక్రమ మైనింగ్ ను నిరసిస్తూ ప్రజా ఉద్యమానికి మద్దతుగా వెళుతున్న పౌర హక్కుల సంఘం నాయకులు లక్ష్మణ్, హరగోపాల్ లాంటి నేతలను అరెస్ట్ చేసి నిర్బంధించడం దారుణం..



ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడిగా గోనుగుంట్ల కోటేశ్వరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లకు కోటేశ్వరావు ధన్యవాదాలు తెలిపారు. గ్రంథాలయ ఉద్యోగుల సహకారంతో గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తానని గోనుగుంట్ల తెలిపారు.

## జన సంద్రంగా నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం


- సందర్శన కోసం తరలి వస్తున్న జన సందోహం
- నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం పర్యావరణ సమతుల్యాన్ని కాపాడదాం
- ప్రతి ఒక్కరూ నేలపట్టు సందర్శించి ప్రకృతిని ఆస్వాదించాలని కోరిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్

తడ, సూళ్లూరుపేట: ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 సందర్భంగా మూడవ రోజు సోమవారం కూడా నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం జనసంద్రంగా మారింది, నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం పర్యావరణ సమతుల్యాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా కాపాడదామని, పర్యావరణం సమతుల్యాన్ని కాపాడాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని ప్లాస్టిక్ వాడకాన్ని ఈ పరిసర ప్రాంతాల్లో వినియోగించరాదని కోరారు పర్యాటకుల సందర్శనార్థం వారికి గైడ్లను ఏర్పాటు చేయడంతో పాటు తగినంత భద్రతా ఏర్పాటు మౌలిక వసతులు ఏర్పాట్లు కల్పించడం జరిగింది.

ఈ పక్షుల పండుగ మూడవ రోజున కూడా ఇంత అశేష జనసందోహం వచ్చి ప్రకృతిని ఆస్వాదించడం ఎంతోమంచి అనుభూతిని వారికి కల్పిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ బైనాక్యులర్‌తో పక్షులని వీక్షించారు. అంతకుమునుపు సూళ్ళూరుపేట ఎంఎల్ఏ నెలవల విజయశ్రీ నేలపట్టు పక్షుల రక్షిత









నేలపట్టు పక్షులు అభయారన్యాన్ని అందరూ సందర్శించి ప్రకృతిని ఆస్వాదించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

సోమవారం తడ మండలం పరిధిలోని నేలపట్టు పక్షుల అభ యారణ్యంను కలెక్టర్ సందర్శించి పలువురు విద్యార్థినీ విద్యార్థులు, పర్యాటకులతో మాట్లాడి ఏర్పాట్ల వివరాలు వారి అనుభూతి అడిగి తెలుసుకున్నారు. పలువురు ఏర్పాట్లపై వారి ఆనందాన్ని వ్యక్త పరిచారు. కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పులికాట్ సరస్సు నందు పెలికాన్ పక్షులు చేపలను ఆహారంగా తీసుకొని వాటి సంతతిని పెంపొందించుకొని తిరిగి వాటి సొంత ప్రాంతానికి వెళ్తాయని తెలిపారు.

ఈ పులికాట్ పర్యావరణం ఒక విలక్షణమైనటువంటి ఎకలాజికల్ సిస్టమ్ కలిగి ఉంటుందని తెలిపారు. ఈ సరస్సు కేంద్రాన్ని సందర్శించి పర్యాటకులతో మాట్లాడారు.

నేలపట్టు పక్షుల పండుగకు స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పర్యావరణ విజ్ఞాన కేంద్రం నందు పాల్గొని అక్కడకు వచ్చినటువంటి సందర్శకులతో మాట్లాడుతూ ఇలాంటి ఫ్లెమింగో ఫెస్టివల్ ఏర్పాటు చేయడం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం గత నాలుగు సంవత్సరాలుగా చేయలేక పోయారని రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ ఫ్లెమింగో ఫెస్టివల్ రాష్ట్ర పండగల ఘనంగా నిర్వహించాలని సూచించారని తెలిపారు.

అందుకే ఈ సంవత్సరం ఈ పక్షుల పండుగ నిర్వహిస్తున్నామని తెలిపారు ఇక మీదట ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని తెలిపారు ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి కి జిల్లా కలెక్టర్ కి అందరికీ ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

- పచ్చదనం, పరిశుభ్రంతో మంచి ఆరోగ్యం
- పలు డ్రైన్లు, రోడ్లు పరిశీలించిన కూటమి నాయకులు, అధికారులు

రామచంద్రపురం: రామచంద్రపురం పట్టణంలోని పలు వార్డులను మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులతో కలిసి సోమవారం పరిశీలించారు. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులతో కలిసి పలు వార్డులు, హిందూ స్మశాన వాటికలు పరిశీలించి తగు సూచనలు చేశారు.



తొలుత లలిత నగర్, హౌసింగ్ బోర్డ్ కాలనీ, గుబ్బలవారి పేట, అంకం వారి వీధి, సూర్య నగర్ తదితర వార్డుల్లో శానిటేషన్, డ్రైన్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ గ్రామాల్లో, పట్టణాల్లో పరిశుభ్రంగా, పచ్చదనం కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛభారత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతినెల మూడవ శని వారంఈ కార్యక్రమం చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు, ఆయా వీధుల్లో డ్రైన్లు, రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అలాగే కైలాస భూమి ప్రాంతాల్లో పారిశుధ్యం మెరుగుగా ఉంచాలని మున్సిపల్ అధికారులను కోరారు. పరిసరాల పరిశుభ్రతతో మంచి ఆరోగ్యం పొందచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ, ఏఇ, వర్క్ ఇన్స్పెక్టర్, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కొలికపూడి.. మీ పద్ధతి బాగోలేదు

- టీడీపీ క్రమశిక్షణ కమిటీ హెచ్చరిక
- పార్టీ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య వెల్లడి

అమరావతి, మహానాడు: తెలుగుదేశం పార్టీ(టీడీపీ) తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సోమవారం పార్టీ క్రమశిక్షణ సంఘం ముందు హాజరయ్యారు. తనపై వచ్చిన వివాదం పట్ల వివరణ ఇచ్చారు. విచారణ ముగిసిన అనంతరం, టీడీపీ క్రమశిక్షణ



సంఘం సభ్యుడు వర్ల రామయ్య మీడియాతో మాట్లాడారు.

మీరు పార్టీ గీత దాటుతున్నారు... మీ వ్యవహార శైలి సరిగా లేదు అని క్రమశిక్షణ కమిటీ కొలికపూడికి స్పష్టంగా చెప్పిందని వెల్లడించారు. కొలికపూడి ఏడు నెలల వ్యవధిలో రెండు ఘటనల్లో రెండు సార్లు క్రమశిక్షణ కమిటీ ముందు హాజరయ్యారని వర్ల రామయ్య తెలిపారు. కొలికపూడి శ్రీనివాసరావు వ్యవహారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా పరిగణిస్తున్నారని, ఇదే విషయాన్ని కొలికపూడికి కూడా చెప్పామని అన్నారు. త్వరలోనే కొలికిపూడిపై నివేదిక రూపొందించి సీఎం చంద్రబాబుకు సమర్పిస్తామని చెప్పారు. టీడీపీలో ఎవరైనా ఒకటేనని... కార్యకర్త అయినా, ఎమ్మెల్యే అయినా క్రమశిక్షణ పాటించాల్సిందేనని స్పష్టం చేశారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

5

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 21, జనవరి 2025





ఏపీ శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సోమ, మంగళవారాల్లో బీహార్ రాష్ట్రం పాట్నాలో జరుగుతున్న 85వ అఖిల భారత సభాపతుల మహాసభలో పాల్గొనడానికి విచ్చేశారు. ఈ సందర్భంలో, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, తెలంగాణ శాసనసభ స్పీకర్ గెడ్డం ప్రసాద్ కుమార్ కలిసి ఆయనకు సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్‌తో పాటు ఆయన సతీమణి చింతకాయల పద్మావతి హాజరుకాగా, డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు, ఆయన సతీమణి, అలాగే ఏపీ శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ కూడా హాజరయ్యారు.

## పశువుల శాల వద్దకే పశువైద్యం

- మంత్రి అచ్చెన్నాయుడు

గుంటూరు, మహానాడు: రాష్ట్రంలో పశువుల ఆరోగ్య సంరక్షణ, ఉత్పాదకాలు పెంచడానికి, వ్యాధులు నియంత్రించడానికి, పశు పోషకులకు పశుసంవర్దక శాఖ సేవలను మరింత చేరువ చేయాలన్నా లక్ష్యంతోనే ప్రతి గ్రామంలో పశుఆరోగ్య శిబిరాలను, అవగాహన సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, గిడ్డంగులు, పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నిన్నటి నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే పశు ఆరోగ్య శిబిరాలను సోమవారం తాడేపల్లి మండలం చిర్రావూరు గ్రామంలో మంత్రి అచ్చెన్నాయుడు ప్రారంభించారు.





ఈ సందర్భంగా జరిగిన సభలో అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులకు వ్యవసాయంతో పాటు పశు పోషణ చాలా ముఖ్యమని అన్నారు. గతంలో 2014-19 ప్రతి జన్మభూమిలో కార్యక్రమంలో పశువుల సంరక్షణ, పశుగణాభివృద్ధికి పశుసంవర్ధకశాఖ ద్వారా ప్రతి గ్రామంలో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పశువులకు నూరుశాతం వ్యాక్సిన్లు, అవసరమైన వైద్యపరీక్షలు అందించారన్నారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలుగా వీటిని నిలిపివేసి పశు సంవర్ధక శాఖను నిర్వీర్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పశుపోషకులకు మేలు చేయలన్నా ఉద్దేశ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12,200 గ్రామాల్లో జనవరి 20వ తేది నుంచి 31వ తేది వరకు పశు వైద్య శిబిరాలను నిర్వహిస్తుందన్నారు. ప్రతిరోజు మండలంలోని రెండు గ్రామాల చొప్పున పశు వైద్య శిబిరాలను నిర్వహించి పశువులకు వ్యాక్సిన్లు వేయటంతో పాటు, పశువులకు పూర్తి స్థాయిలో వైద్యపరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్యచికిత్సలను అందిస్తారన్నారు.

రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల(ఎంఎస్ఎంఈ), గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం, ఎన్నారై సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెరిగిన జనభాకు అనుగుణంగా పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలని, పశువుల ఆరోగ్య సంరక్షించాలన్న సదుద్దేశంతో ప్రభుత్వం పది రోజులు రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో పశువుల వైద్య శిబిరాలను ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య శాఖ సెక్రటరీ ఎంఎం నాయక్ మాట్లాడుతూ గొర్రెలు, గేదెలకు నట్టల నివారణ వ్యాక్సిన్లు ప్రతి మూడు నెలలకు ఒకసారి క్రమం తప్పకుండా అందించటానికి ప్రతి సంవత్సరం నాలుగు సార్లు పశు వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్టు తెలిపారు.

కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డైరక్టర్ డాక్టర్ బి.దామోదర్ నాయుడు, ఆంధ్రప్రదేశ్ వైద్యసేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస రావు, రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం చైర్మన్ నందం అబద్ధయ్య, పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరక్టర్లు డాక్టర్ సత్యకుమారి, డాక్టర్ వెంకట్రావు, జిల్లా పశుసంవర్ధక శాఖ జెడిప డాక్టర్ ఓ.నరిసింహరావు, డిప్యూటీ డైరక్టర్లు డాక్టర్ పద్మవతి, డాక్టర్ కేవీవీ సత్యన్నారయణ, అసిస్టెండ్ డైరక్టర్ డాక్టర్ డి శ్రీనివాస రెడ్డి, మోహనరావు, మాధవి, సాంబశివరు, తాడేపల్లి మండల పశు వైద్యుడు డాక్టర్ పీవీఆర్ నరేంద్ర రెడ్డి , తహశీల్దారు సీతరామయ్య, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఏపీలో మ్యానుఫ్యాక్చరింగ్, ఆర్ అండ్ డి కేంద్రాలు ఏర్పాటుచేయండి

- స్విస్ పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి బృందం భేటీ!
- పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి అనుకూల వాతావరణం: మంత్రి లోకేష్



జ్యూరిచ్: ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రతినిధి బృందం జ్యూరిచ్ లోని హిల్టన్ హొటల్ లో స్విస్ పారిశ్రామికవేత్తలతో సమావేశమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఏడు నెలల క్రితం ఏర్పాటైన ప్రగతిశీల ప్రభుత్వం ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలను అమలు చేస్తోందని తెలిపారు. దేశంలో మరెక్కడా లేనివిధంగా పారిశ్రామిక ప్రోత్సహకాలు అందజేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో యూనిట్లు ఏర్పాటుచేసే సంస్థలకు 15 రోజుల్లో అన్ని అనుమతులు మంజూరు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు ప్రత్యేక వ్యవస్థను సిద్ధం చేసిందని వివరించారు.

ప్రస్తుతం రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి అనుకూలమైన వాతావరణం నెలకొని ఉందని, 1053 కి.మీ.ల సుదూర తీరప్రాంతం, విశాలమైన రోడ్లు, ఎయిర్ కనెక్టివిటీ, విశాఖపట్నం, కాకినాడ, కృష్ణపట్నం నౌకాశ్రయాలు ఉన్నాయని చెప్పారు. మరో ఏడాదిన్నరలో భోగాపురం, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులు అందుబాటులోకి వస్తాయి. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఏపీలో మ్యానుఫ్యాక్చరింగ్, ఆర్ అండ్ డి కేంద్రాలు, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, ప్రెసిషన్ ఇన్ స్ట్రుమెంట్స్ తయారీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డీప్ టెక్ రంగాల్లో అధునాతన ఆవిష్కరణల కోసం ఏపీ విశ్వవిద్యాలయాలతో కలిసి స్విస్ పరిశోధన సంస్థలు కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.

ఏపీలో స్టార్టప్ లను ప్రోత్సహించడం, సాంకేతికత బదిలీల కోసం ఇన్నోవేషన్ హబ్, ఇంక్యుబేటర్లు ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ లో స్విస్ వెకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ మోడల్ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటుచేసి ఎపి యువతలో నైపుణ్యాభివృద్ధికి సహకరించాలని కోరారు. పూణేలో గెబిరిట్ తరహాలో ప్లంబింగ్ ల్యాబ్‌లు, శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో స్విట్జర్లాండ్ లో భారత రాయబారి మృదుల్ కుమార్, స్విస్ మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్ సెక్రటరీ జనరల్ రావోల్ కెల్లర్, ఒర్లికాన్ సీఈవో మార్కస్ టకే, యాంగిస్ట్ ఫిస్టర్ సీఈవో ఎరిక్ షెమిద్, స్విస్ టెక్స్ టైల్స్ ఎకనమిక్ అండ్ ఎక్సటర్నల్ ఎఫైర్స్ హెడ్ బోజర్న్ వాండర్ క్రోన్, హెచ్ ఎస్ బిసి సీఈవో స్టీవెన్ క్లెన్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ పరిశ్రమల మంత్రి టీజీ భరత్, ఏపీఈడీబీ సీఈవో సాయికాంత్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే



- ఏడాదిలో వ్యవసాయ రంగాన్ని తిరోగమనం వైపు మళ్లించారు
- వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడులో రైతు శేఖర్ రెడ్డి మరణం పట్ల సంతాపం

హైదరాబాద్: మొన్న ఆదిలాబాద్‌లో ఒక రైతు బ్యాంకులోనే ఆత్మహత్య చేసుకున్నాడు. నిన్న ఇంకో రైతు రాథోడ్ గోకుల్ ఆదిలాబాద్‌లో ఆత్మహత్య చేసుకున్నాడు. నేడు జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల కేంద్రంలో బొంకూరు శేఖర్ రెడ్డి అనే మిర్చి రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పంట పెట్టుబడికి డబ్బులు లేక, పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక, ప్రభుత్వ పంటల కొనుగోళ్లు లేకరైతులుఅప్పుల పాలవుతున్నారు.

పదేళ్ల కాలంలో రూ.4.5 లక్షల కోట్లతో కేసీఆర్ వ్యవసాయ రంగానికి చేయూత అందించారు. నేరుగా రైతుల ఖాతాలకు రూ.73 వేల కోట్లు 11 విడతల్లో రైతుబంధు కింద జమ చేశారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలో వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసింది. ఆత్మవిశ్వాసంతో తలెత్తుకుని తిరుగుతున్న రైతుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసింది. ఏడాదిలో 400 కు పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నా ప్రభుత్వంలో చలనం లేదు. ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి.

## క్రీడల్లో ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టాలి

- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు



విజయవాడ, మహానాడు: రాష్ట్రం నుంచి ఖేలో ఇండియా, జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఏపీకి అత్యధిక పతకాలు సాధించి క్రీడల్లో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలబెట్టాలని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు ఆకాంక్షించారు. ఈ నెల 23వ తేదీ నుంచి 27వ తేదీ వరకూ జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలోని లడక్‌లో జరిగే అయిదో ఎడిషన్ ఖేలో ఇండియా వింటర్ గేమ్స్‌లో భాగంగా ఏపీ నుంచి పాల్గొనే 20 మంది ఐస్ స్కేటింగ్ క్రీడాకారులు విజయవాడలోని శాప్ కార్యాలయంలో రవి నాయుడిని సోమవారం కలిశారు. ఈ సందర్భంగా ఐస్ స్కేటింగ్ కాంపిటేషన్‌కు సంబంధించి తీసుకున్న శిక్షణ, గతంలో సాధించిన విజయాల గురించి శాప్ చైర్మన్‌కు క్రీడాకారులు వివరించారు. ఐస్ స్కేటింగ్ క్రీడాకారులకు ప్రభుత్వం నుంచి కల్పించాల్సిన మౌలిక వసతులు, ప్రోత్సాహకాలను అందజేస్తామని, కాంపిటేషన్‌లో అత్యధిక పతకాలు సాధించి రాష్ట్ర కీర్తిప్రతిష్టతలను దేశవ్యాప్తంగా విస్తరింపచేయాలని శాప్ చైర్మన్ కోరారు.

### జూడో క్రీడాకారులకు అభినందన

గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో గత డిసెంబర్ 27వ తేదీ నుంచి 29వ తేదీ వరకూ జరిగిన క్యాడెట్ స్టేట్ జూడో టోర్నమెంటులో పసిడి పతకం కైవసం చేసుకున్న జూడో క్రీడాకారులు ఎన్టీఆర్ జిల్లా డీఎస్డీఓ అజీజ్ తో శాప్ చైర్మన్ రవినాయుడిని విజయవాడలోని శాప్ కార్యాలయంలో సోమవారం కలిశారు. మహారాష్ట్రలోని పూణేలో ఈనెల 22వ తేదీ నుంచి 25వ తేదీ వరకూ జరిగే క్యాడెట్ బాయ్స్ అండ్ గర్ల్స్ నేషనల్ జూడో ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటున్నట్టు శాప్ చైర్మన్ కి వారు తెలిపారు. ఈ సందర్భంగా జూడో క్రీడాకారులను రవినాయుడు అభినందించడంతోపాటు ఏపీకి అత్యధిక పతకాలు సాధించాలని సూచించారు.

### యోగా క్రీడాకారుడికి అభినందనలు

యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ సింగపూర్ ఆధ్వర్యంలో ఈనెల ఆరో తేదీ నుంచి ఎనిమిదో తేదీ వరకూ సింగపూర్‌లో జరిగిన ఏషియన్ యోగా స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ జూనియర్స్ విభాగంలో భారత్ తరుపున ప్రాతినిధ్యం వహించి ప్రథమస్థానం సాధించిన తాడేపల్లికి చెందిన డి.ధీరజ్ శ్రీకృష్ణ ఈరోజు విజయవాడలోని శాప్ కార్యాలయంలో శాప్ చైర్మన్ రవినాయుడిని కలిశారు. ఈ సందర్భంగా ధీరజ్ శ్రీకృష్ణను శాప్ చైర్మన్ అభినందించి భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని సూచించారు.

### స్విమ్మింగ్‌పూల్ అభివృద్ధి చేయాలి

జగ్గయ్యపేటలోని క్రికెట్ స్టేడియంలో వాటర్ లీకేజీ సమస్యలను పరిష్కరించి స్విమ్మింగ్‌పూల్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవినాయుడుకి జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్(తాతయ్య), జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర విజ్ఞప్తి చేశారు. విజయవాడలోని శాప్ కార్యాలయంలో శాప్ చైర్మన్ రవినాయుడుని సోమవారం వారిరువురూ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ జగ్గయ్యపేటలోని స్టేడియంలో వాటర్ ట్యాంకుకు లీకేజీలు ఏర్పడి క్రీడాకారులు ఇబ్బంది పడుతున్నారన్నారు.

వాటర్ ట్యాంక్, స్విమ్మింగ్‌పూల్‌ల మరమ్మతులకు చర్యలు చేపట్టాలని మున్సిపాలిటీ అధికారులను కోరగా స్టేడియం మున్సిపాలిటీ పరిధిలోకి రాదని వివరించారన్నారు. శాప్ చైర్మన్ స్పందిస్తూ జగ్గయ్యపేటలోని స్విమ్మింగ్‌పూల్ అభివృద్ధికి తక్షణమే చర్యలు తీసుకోవాలని, స్విమ్మింగ్ పూల్ మరమ్మతులకు సంబంధించి శాప్ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి అంచనాలను తయారుచేసి జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పెట్టాలని ఎన్టీఆర్ జిల్లా డీఎస్డీఓను ఆదేశించారు. అలాగే జగ్గయ్యపేటలో క్రీడా వసతుల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులను సమకూర్చేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్‌ను శాప్ చైర్మన్ ఆకాంక్షించారు.

## వైసీపీ నేతల భూ కబ్జాలపై టీడీపీ గ్రీవెన్స్‌కు ఫిర్యాదుల వెల్లువ!

- ఉద్యోగాల పేరుతో రూ. 45 కోట్ల మోసం
- అర్జీలు స్వీకరించిన నేతలు





మంగళగిరి, మహానాడు: అన్నమయ్య జిల్లా, ఒంటిమిట్ట మండలం పిఎస్ గుంటుకానిపల్లె గ్రామానికి చెందిన అవసాని రమణయ్య విజ్ఞప్తి చేస్తూ.. వైసీపీ మాజీ ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, మేడా భాస్కర్ రెడ్డిలు తమ గ్రామంలో ఎవరైనా చనిపోయినా, లేదా బతుకుదెరువకు ఊరు విడిచి బయటకు పోయినా వారు భూములను కొన్నట్లు డాక్యుమెంట్లు సృష్టించి భూములు కబ్జా చేస్తున్నారని ఇక్కడి తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో మంత్రి





బీసీ జనార్ధన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు ఎమ్ఏ షరీఫ్, కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్ లకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.

అలాగే తమ భూమిని కొట్టేశారని దీనిపై తాము కోర్టుకు వెళ్లగా కోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని.. అయినా వైసీపీ కబ్జాదారులు తమపై దౌర్జన్యం చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం



చేయాలని వారు విన్నవించారు. అర్జీలు స్వీకరించిన నేతలు విచారణ జరిపించి తగిన న్యాయం జరిగేలా చూస్తామని బాధితుడికి హామీ ఇచ్చారు. పలువురు అధికార్లతో ఫోన్లలో మాట్లాడి వెనువెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

గుంటూరు జిల్లా, కొల్లిపర మండలం కొత్తబొమ్మువానిపాలెంకు చెందిన తుమ్మా శివరామిరెడ్డి గీవెన్స్ లో విజ్ఞప్తి చేస్తూ.. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అండతో తుమ్మా వెంకట కృష్ణారెడ్డి ఆయన అనుచరులు పోర్జరీ డాక్యూమెంట్లు సృష్టించి పేదలు, ప్రభుత్వ భూములు కొట్టేశారని... వారి కబ్జాలపై అధికారులు విచారించి కబ్జా చేసిన భూములను స్వాధీనం చేసుకోవాలని నేతలకు ఫిర్యాదు చేశారు.

తిరుపతి జిల్లా, తిరుపతి అర్బన్ మండలానికి చెందిన ఎస్. శామలాదేవి విజ్ఞప్తి చేస్తూ.. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అనుచరులు రమేష్ రెడ్డి, సిద్దారెడ్డి, మధు, డి. నరేంద్రలు దౌర్జన్యంగా తమ భూమిని ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నారని. ప్రహారి గోడను ధ్వంసం చేశారని వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ఆమె నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.

విశాఖపట్నం జిల్లా మధురవాడకు చెందిన సునీత విజ్ఞప్తి చేస్తూ.. గుంటూరులో ఉన్న బుద్ద మెగాషెక్త ఫౌండేషన్ వారు మేగా టీచర్స్ ఉద్యోగాల పేరుతో వందల మంది నిరుద్యోగులను మోసం చేశారని ఆరోపించారు. నిరుద్యోగల నుండి రూ. 45 కోట్ల వరకు దండుకున్నారని.. దీనిపై ఎన్ని సార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని ఆందోళన చెందారు. దయ చేసి డీజీపీ ప్రత్యేక చొరవ తీసుకొని నిరుద్యోగులను మోసం చేస్తున్న ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని బాధితురాలు గ్రీవెన్స్ లో వాపోయింది.

అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన పి.నాగరంగయ్య విజ్ఞప్తి చేస్తూ.. 1969 లో ప్రభుత్వం తనకు ఇచ్చిన భూమిని వైసీపీకి చెందిన వ్యక్తి తప్పుడు డాక్యూమెంట్లతో దౌర్జన్యంగా కొట్టేయాలని చూస్తున్నారని.. దయ చేసి అతనిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

గత ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో తమ స్వాధీనంలో ఉన్న భూములను బలవంతంగా తీసుకొని ఎటువంటి పరిహారం ఇవ్వలేదని అన్యాయంగా పామాయిల్ చెట్లను తొలగించి తమను నష్టపరిచారని.. దయ చేసి తమకు న్యాయం చేయాలని ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం గ్రామానికి చెందిన కొంపల్లి వెంకట రవణమ్మ వేడుకున్నారు.

ప్రకాశం జిల్లా పామూరు మండలం బుక్కాపురం గ్రామానికి చెందిన యమ్మని వెంకటరత్నం నేతలకు అర్జీ ఇస్తూ.. తన భూమి మరోకరిపేరుపై ఆన్ లైన్ అయ్యిందని దాన్ని సరి చేసి తను పేరున ఆన్ లైన్ చేయాలని విన్నవించారు.

అనంతపురం జిల్లా కుందుర్తి మండలం యర్రగుంట గ్రామానికి చెందిన ఎం.మంజునాథ్ విజ్ఞప్తి చేస్తూ.. తమ స్వాధీనంలో ఉన్న మెట్ట భూమిని కాపు శ్రీదేవి అనే మహిళ కబ్జా చేశారని అధికారులు విచారించి దయచేసి తమ భూమిని కబ్జా నుండి విడిపించాలని ఆమె వేడకున్నారు.

నాగావళి బ్యారేజీ నుండి ఎత్తిపోతల పథకం ద్వారా సుమారు ఎనిమిది వేల ఎకరాలకు సాగునీరు, మంచినీరు కల్పించేందుకు 2019 లో ముఖ్యమంత్రిగా నాడు చంద్రబాబు ఉత్తర్వులు జారీ చేస్తే.. ఆ ఉత్తర్వులను తారువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం రద్దు చేసి మన్యం జిల్లాలోని గరుగుబిల్లి మండలంలోని గిరిజన గ్రామాలకు సాగు, తాగు నీరు లేకుండా తీవ్ర అన్యాయం చేసిందని ఆక్కడి ప్రజలు మండిపడ్డారు. దయ చేసి మళ్లీ నిధులు మంజూరు చేసి నీరు అందేలా చూడాలని ఆ గ్రామాలకు చెందిన రైతులు విజ్ఞప్తి చేశారు.

## దమ్ముంటే అయిదేళ్ల వైసీపీ పాలనపై విచారణ జరిపించండి

- ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి డిమాండ్



విజయవాడ, మహానాడు: విజయవాడ, మహానాడు: కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు చూస్తుంటే ఊసరవెల్లి సైతం సిగ్గుపడు తుంది. వైసీపీ పాలన ఓ విపత్తు అయితే.. అయిదేళ్ళలో విధ్వంసం జరుగుతుంటే.. ఢిల్లీలో కూర్చొని వేడుక చూశారా? ఆ ఐదేళ్లు కేంద్రంలో ఉన్నది మీరే కదా? అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఆమె సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరం పనులను ఆపితే ఒక్కనాడైనా అడిగారా? రాజధాని లేని రాష్ట్రంగా అయిదేళ్ళు పాలన చేస్తుంటే కేంద్రానికి కనిపించలేదా? అని దుయ్యబట్టారు. ఇంకా, ఆమె ఏమన్నారంటే... ఇష్టారాజ్యంగా రూ.10లక్షల కోట్లు అప్పులు చేస్తుంటే విధ్వంసం జరుగుతున్నట్టు అనిపించలేదా?

సొంత బాబాయి హత్యకేసులో ఢిల్లీ స్థాయిలో న్యాయం కోసం పోరాటం చేస్తుంటే.. కేంద్ర హెూం శాఖ మంత్రిగా మౌనంగా ఎందుకున్నారు? భారీ స్థాయిలో అవినీతి జరుగుతుంటే ఒక్కటైనా బయట పెట్టారా? అయిదేళ్ళపాటు జగన్ మీకు దత్తపుత్రుడు. ఆడించినట్లు ఆడే తోలుబొమ్మ. పార్లమెంట్‌లో మీ బిల్లులకు మద్దతు పలికే రబ్బర్ స్టాంప్. రాష్ట్రంలో సహజ వనరులను 'మోదానీ'కి దోచిపెట్టే ఏజెంట్. మీ ఇష్టారాజ్యంగా అయిదేళ్ళు వైసీపీనీ వాడుకొని, రాష్ట్ర సంపదను దోచుకొని, ఇప్పుడు విధ్వంసం జరిగిందని మొసలి కన్నీరు కార్చితే నమ్మే అమాయకులు రాష్ట్ర ప్రజలు కారు.

2019-2024 మధ్య జరిగిన విధ్వంసంలో కర్త జగన్ అయితే.. కర్మ, క్రియ బీజేపీ ప్రభుత్వమే. 10 ఏళ్ల పాటు విభజన హామీలు నెరవేర్చకుండా మోసం చేసి, ఇప్పుడు అండగా ఉంటాం. రూ. 3 లక్షల కోట్లు ఇస్తాం.. పూర్వవైభవం తెస్తామనే మీ మాటలు మరో మోసానికి నిదర్శనం. అమిత్ షా ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. మీ వ్యాఖ్యలు మీద మీరు కట్టుబడి ఉంటే.. మీకు దమ్ముంటే గత అయిదేళ్ళ వైసీపీ పాలనపై వెంటనే కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించండి.

జనం గుండె చప్పుడు
# మహానాడు
06
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 21, జనవరి 2025 ||

## ఇచ్చిన మాటను నిలబెట్టుకునే దిశగా కూటమి

- ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

**పెదకూరపాడు, మహానాడు:** విశాఖ ఉక్కుపై కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకునే దిశగా పనిచేస్తోందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. నియోజకవర్గం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సోమవారం మీడియాతో మాట్లాడారు.

విశాఖ ఉక్కు పరిశ్రమకు ప్యాకేజీ కేంద్రం మంజూరు చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేశారన్నారు.

విశాఖ ఉక్కు ప్రయివేటీ కరణకు వ్యతిరేకంగా కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకుందన్నారు. ఉక్కు పరిశ్రమను కాపాడడం కోసం అధికారం చేపట్టిన నాటి నుండి కేంద్రంతో చంద్రబాబు సంప్రదింపులు జరిపారన్నారు. రానున్న రోజుల్లో కేంద్రం నుండి అధిక మొత్తంలో రాష్ట్రానికి నిధులను తెచ్చి అన్నీ విధాలా అభివృద్ధి చేస్తారనే నమ్మకం ప్రజలకు ఉందన్నారు.



## ప్రియుడిని చంపిన ప్రియురాలికి ఉరిశిక్ష!

**తిరువనంతపురం:** ప్రియుడిని చంపిన ప్రియురాలికి ఉరిశిక్ష విధిస్తూ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. 2022లో కేరళలో విషం కలిపిన కూల్‌డ్రింక్ ఇచ్చి ప్రియుడు శరోన్ రాజ్‌ను అతని ప్రియురాలు గ్రీష్మ హత్య చేసింది. కేసుకు సంబంధించిన వాదోపవాదాలు విన్న తిరువనంతపురం కోర్టు గ్రీష్మకు ఉరిశిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చింది. గ్రీష్మకు సహకరించిన బంధువుకు మూడేళ్ల జైలు శిక్ష విధించింది.



## సహజ వనరుల వినియోగంలో కొత్త అవకాశాలు

- నేషనల్ మైనింగ్ మినిస్టర్స్ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర

**భువనేశ్వర్:** సహజ వనరుల వినియోగంలో కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలని, మైనింగ్ రంగంలో కొత్త లక్ష్యాలతో ముందుకు సాగినపుడు మాత్రమే మెరుగైన ఫలితాలను సాధించే అవకాశం ఉంటుందని భువనేశ్వర్‌లో సోమవారం నిర్వహించిన నేషనల్ మైనింగ్ మినిస్టర్స్ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సస్టైనబుల్ మైనింగ్ ఫర్ వికసిత్ భారత్ మూడో కాన్ఫరెన్స్ లో మంత్రి పాల్గొని, మాట్లాడారు. రాష్ట్రంలో మైనింగ్ రంగంలో ఉన్న అపార అవకాశాలు, క్రిటికల్ మైనింగ్ ఆవశ్యకతను మంత్రి వివరించారు.

దేశస్థాయిలో మైనింగ్ శాఖల సదస్సుల ద్వారా రాష్ట్రాలు తమ సూచనలను, పాలసీలను, అవసరాలను, ఆకాంక్షలను పరస్పరం పంచుకోవడానిక అవకాశం కలుగుతుంది.

ప్రధాన మంత్రి ఖనిజ క్షేత్ర కల్యాణ్ యోజన కార్యక్రమంలో భాగంగా




రాష్ట్రంలో మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాల పెంపునకు, యువతలో నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకునే అవకాశం లభిస్తోందని తెలిపారు. డీఎంఎఫ్ ద్వారా రాష్ట్రంలోని ప్రజల జీవన ప్రమాణాల పెంపు సహా సమగ్రాభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉంది. భారతదేశం గత 75 సంవత్సరాల్లో స్టీల్, సిమెంట్, అల్యూమినియం వంటి అనేక ఉత్పత్తుల్లో మెరుగైన స్థానాన్ని సంపాదించుకుంది. ఇనుప ఖనిజం, బాక్సైట్, లైమ్ స్టోన్ లాంటి లాంటి కీలక మినరల్స్ ఎగుమతిలో తమదైన ముద్ర వేసుకున్నాం. ప్రస్తుతం మారిన కాలానికి అనుగుణంగా సోలార్, విండ్, సెమీ కండక్టర్స్ లాంటి రంగాల్లో మనం ముందంజ వేయాల్సిన సమయం వచ్చింది. అందుకోసం క్రిటికల్ మినరల్స్ ఉత్పత్తి, ప్రాసెసింగ్ పై దృష్టి సారించాలి. తద్వారా దిగుమతులపై ఆధారపడాల్సిన అవకాశం తగ్గుతుంది. పర్యావరణ పరిరక్షణ, క్రిటికల్ మైనింగ్ రంగంలో స్వయం సమృద్ధి సాధించడానికి పట్టణ మైనింగ్ పై కూడా దృష్టి పెట్టాలి.

రీ సైక్లింగ్ సహా కీలకమైన ఖనిజాల విభాగాల్లో అవగాహన కల్పించడం, కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడం ప్రస్తుతం అత్యంత అవసరం. ఏప్రిల్ 2024లో న్యూ ఢిల్లీలో జరిగిన క్రిటికల్ మినరల్స్ సమ్మిట్ మాదిరిగా కేంద్ర ప్రభుత్వం ప్రాంతీయ వర్క్ షాపులను నిర్వహించాలని కోరుతున్నాను. క్రిటికల్ మినరల్స్ గుర్తింపు, వెలికితీత, ప్రాసెసింగ్‌పై లోతైన అవగాహన విషయంలో ఈ వర్క్ షాపులు విద్యార్థులు, టీచింగ్ కు ఉపయోగపడతాయి. అటువంటి షాపులను నిర్వహించేందుకు అవసరమైన సహాయ సహకారాన్ని అందించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మా ఈ ప్రయత్నాన్ని విజయవంతం చేయడానికి గనుల మంత్రిత్వ శాఖ సహాయ సహకారాలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను.

నోటిఫైడ్ ప్రైవేట్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీ దేశంలో ఖనిజాన్వేషణకు అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయం. అయితే సరైన విజన్ లేకపోవడం, ముందుగా గుర్తించకపోవడం కారణంగా రాష్ట్ర ప్రభుత్వాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించేలా వనరుల నిర్వహణకు సంబంధించిన సమాచారం అందించేలా ఎన్‌పీఈఏలను తప్పనిసరి చేయాలని గనుల మంత్రిత్వ శాఖను కోరుతున్నా. క్రిటికల్ మినరల్స్ పై నివేదికలను విశ్లేషించేందుకు అవసరమైన మానవ వనరులు లేకపోవడంతో రాష్ట్ర డీఎంజీలు అనేక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నాయి. అందువలన రాష్ట్ర డీఎంజీ అధికారులకు ప్రాక్టికల్ ఫీల్డ్ సెషన్‌లతో సహా GSI శిక్షణా సంస్థ రెగ్యులర్ శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలని నేను కోరుతున్నాను.

ఈ కార్యక్రమాలు క్రిటికల్ మినరల్స్ గుర్తింపు, వాటి నిర్వహణకు తోడ్పాటు అందిస్తుంది. గనుల శాఖను బలోపేతం చేయడం, సవాళ్లను అధిగమించడం, అన్వేషణ, ఉత్పత్తి అవకాశాలను అందిపుచ్చుకోవడంలో కేంద్ర మైనింగ్ శాఖతో కలిసి పని చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది. భారతదేశ మైనింగ్ రంగాన్ని మరింత ఉన్నత శిఖరాలకు నడిపించడంతో పాటుగా సుస్థిరమైన అభివృద్ధి సాధించడం ద్వారా వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నానని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

## రేవంత్-బాబు భేటీ

**జ్యూరిచ్:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం ఈ రోజు ఉదయం స్విట్జర్లాండ్ లోని జ్యూరిచ్ కు చేరుకుంది. దావోస్ లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన ముఖ్యమంత్రి బృందానికి జ్యూరిచ్ ఎయిర్ పోర్ట్ లో ప్రవాస తెలంగాణవాసులు ఘన స్వాగతం పలికారు.

సీఎం రేవంత్ రెడ్డి వెంట రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో పాటు పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు. దావోస్ పర్యటనకు వెళ్లిన ఏపీ సీఎం చంద్రబాబు సారథ్యంలోని ప్రతినిధి బృందం కూడా అదే సమయంలో అక్కడికి చేరుకుంది. జ్యూరిచ్ ఎయిర్ పోర్టులో కలుసుకున్న తెలుగు రాష్ట్రాల సీఎంలు, మంత్రులందరూ కాసేపు ముచ్చటించుకున్నారు. రెండు రాష్ట్రాల బృందాలు ఫొటోలు దిగారు.

దావోస్ సదస్సు తొలి రోజున పలువురు పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమవుతారు. అంతర్జాతీయ పెట్టుబడుల గమ్య స్థానంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసే నిర్దిష్టమైన భవిష్యత్తు ప్రణాళికతో దావోస్ పర్యటనపై రాష్ట్ర ప్రతినిధి బృందం ప్రత్యేకంగా దృష్టి సారించింది. అందులో భాగంగానే భారీ పెట్టుబడుల లక్ష్యంతో పలు ప్రపంచ దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి బృందం చర్చలు జరుపనుంది





జ్యూరిచ్ విమానాశ్రయంలో కలుసుకున్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ పెట్టుబడులపై ముఖ్యమంత్రుల మధ్య చర్చ జరిగింది.

## రైతు ఆత్మహత్యలపై బిఆర్ఎస్ పార్టీ అధ్యయన కమిటీ

- మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో 9 మంది సీనియర్ నేతలతో కమిటీ
- రెండు వారాలపాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించనున్న కమిటీ
- పెరుగుతున్న రైతు ఆత్మహత్యలు, దుర్భర వ్యవసాయరంగ పరిస్థితిలపై అధ్యయనం
- రెండు వారాల అధ్యయనం తర్వాత నివేదిక రూపకల్పన
- రాష్ట్ర ప్రభుత్వానికి, వ్యవసాయ మంత్రికి, కమిషన్‌కు, బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్‌కి నివేదిక అందజేత

**హైదరాబాద్:** రాష్ట్రంలో ఆందోళనకర స్థాయికి చేరిన రైతు ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభ పరిస్థితిల పైన భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో 9 మందితో కూడిన అధ్యయన కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు.

మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో 9 మంది సభ్యులు గల ఈ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో నెలకొన్న దుర్భరమైన పరిస్థితులను అధ్యయనం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి, వ్యవసాయ శాఖ మంత్రి కి, వ్యవసాయ కమిషన్ కు, బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ కి ఒక నివేదికను అందజేస్తుందని కేటీఆర్ తెలిపారు.

రెండు వారాల పాటు విస్తృతంగా పర్యటించిన అనంతరం రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న ప్రధానమైన కారణాలతోపాటు రాష్ట్రంలో గత ఏడాది కాలంలో వ్యవసాయ సంక్షోభానికి దారితీసిన పరిస్థితులను పరిశీలించి ఒక నివేదికను తయారు చేస్తుందని కేటీఆర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో సన్న, చిన్న



కారు మరియు కౌలు రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటుందన్నారు.

రాష్ట్ర రైతాంగానికి అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాది పాలనలో ఆత్మహత్యలు విపరీతంగా పెరిగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే నాలుగు వందలకు పైగా రైతన్నలు ఆత్మహత్యలు చేసుకున్న ఆందోళనకర పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన రైతు రుణమాఫీ కనీసం 30 శాతాన్ని దాటకపోవడం రైతన్నలకు కొన్ని సంవత్సరాలుగా అందుతున్న రైతుబంధును ఆపివేసి.. ఇస్తామన్న 15 వేల రూపాయల రైతు భరోసాన్ని కూడా ఎత్తగొట్టడం.. వంటి ప్రధానమైన ఆర్థిక సమస్యలు రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు.

దీంతోపాటు వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ సరఫరా, సకాలంలో సాగునీటి వసతి కల్పించే విషయంలో సర్కారు పూర్తిగా చేతులెత్తేయడం వల్లనే రైతన్నలు తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్లనే పూర్తిగా రాష్ట్ర వ్యవసాయ రంగం చిన్నాభిన్నమైందని అన్నారు.

రైతన్నలను, వ్యవసాయ రంగాన్ని పట్టించుకోకుండా దిక్కులు చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి దిశా నిర్దేశం చేసేలా ప్రధాన ప్రతిపక్షంగా తమ వంతు పాత్ర పోషించాలన్న సదుద్దేశంతోనే ఈ అధ్యయన కమిటీని ఏర్పాటు చేసినట్లు కేటీఆర్ తెలిపారు. 10 సంవత్సరాలపాటు రైతును రాజును చేసే లక్ష్యంతో పనిచేసిన భారత రైతు సమితి , ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ప్రయత్నం చేస్తుందన్నారు. విస్తృత పర్యటనలు అధ్యయనం తర్వాత పార్టీ తరఫున రూపొందించే ఈ నివేదిక ప్రభుత్వానికి అందజేసి రానున్న బడ్జెట్ సమావేశాల్లో రైతన్నల సమస్యల పై, వారికి ఇచ్చిన హామీల అమలుపై, రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని కేటీఆర్ ఈ సందర్భంగా తెలియజేశారు.

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కమిటీలో మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, జోగు రామన్న, పువ్వాడ అజయ్, ఎమ్మెల్సీలు ఎంసి కోటిరెడ్డి, యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, రసమయి బాలకిషన్, అంజయ్య యాదవ్ ఉన్నారు.





## పర్యాటక రంగాన్ని పరిశ్రమగా గుర్తించిన సీఎం

- మంత్రులు అనగాని, ఆనం

**సూళ్ళూరుపేట, మహానాడు:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 కార్యక్రమాలు జిల్లాలో అత్యంత ఘనంగా పండుగ వాతావరణంలో నిర్వహించారు. పర్యాటక రంగ అభివృద్ధికి, సంక్షేమం అభివృద్ధి సమపాళ్లలో అమలుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని.. ఇది మంచి ప్రభుత్వం అని రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి అన్నారు. మూడో రోజు ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా వారు పాల్గొన్నారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రకృతిని, సంస్కృతిని గుర్తు పెట్టుకోవాలి... పర్యాటకం ను అభివృద్ధి పరచాలి. గత ప్రభుత్వ హయాంలో ఫ్లెమింగో ఫెస్టివల్‌ను నిర్వహించలేదని నిర్లక్ష్యం చేశారని అన్నారు. ముఖ్యమంత్రి విజన్ ఉన్న లీడర్. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి పర్యాటక రంగాన్ని పరిశ్రమగా గుర్తించారని అన్నారు. బడ్జెట్ కేటాయించి ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధిలో ఉందంటే మన ముఖ్యమంత్రి ముందు చూపే అన్నారు. ప్రభుత్వం మంచి చేస్తున్నా కూడా ప్రతిపక్షాలు బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు.

పులికాట్ ముఖ ద్వారం వద్ద 100 కోట్లు నిధులతో పూడిక తీత ద్వారా మత్స్యకారులకు మేలు కలిగేలా చర్యలకు ప్రభుత్వం కట్టుబడి అడుగులు ముందుకు వేస్తోందన్నారు. ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో అమలుకు కట్టుబడి ఉందని తెలిపారు. ఎంఎల్ఏ నెలవల విజయ శ్రీ మాట్లాడుతూ గత నాలుగేళ్ళుగా ఈ ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహించలేదు. 2001లో టీడీపీ ప్రభుత్వంలో ప్రారంభించి నిర్వహించారన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ గత నవంబర్ నెలలో ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు ఫ్లెమింగో ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించాలని సూచించారని ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో, మీడియా, తదితరుల సహకారంతో ఈ నెల 18 నుండి 20 వ తేదీ వరకు నిర్వహించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, జెసి శుభం బన్సల్, మాజీ పార్లమెంటు సభ్యుడు నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ మంత్రి పరసా రత్నం, మాజీ ఎంయల్సి వాకాటి నారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ శ్రీమంత్ రెడ్డి, శ్రీసిటీ ఎండి రవి సన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## థ్యాంక్స్.. లోకేష్

- తెలంగాణలో పార్టీని పటిష్టం చేస్తానన్న హామీతో క్యాడర్‌లో ఉత్సాహం
- గ్రేటర్ హైదరాబాద్‌లో తిరుగులేని టీడీపీ
- చంద్రబాబు-లోకేష్ నాయకత్వంలో పార్టీకి మళ్లీ పూర్వవైభవం
- తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షురాలు భవనం షకీలారెడ్డి

**హైదరాబాద్:** తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి మళ్లీ పునరుజ్జీవం కల్పిస్తానన్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌కు తెలంగాణ తెలుగుమహిళ రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు భవనం షకీలారెడ్డి కృతజ్ఞతలు చెప్పారు. లోకేష్ భరోసాతో నిరుత్సాహంగా ఉన్న పార్టీ క్యాడర్‌లో ఉత్సాహం కనిపిస్తోందన్నారు. తెలంగాణలో నాయకులు పార్టీలు మారినా, క్యాడర్ ఇంకా చెక్కుచెదరకుండా ఉన్నారని గుర్తు చేశారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్‌లో టీడీపీ ఇంకా బలంగానే ఉందని స్పష్టం చేశారు. కొత్త నాయకత్వాన్నిఅందించి, మార్గనిర్దేశనం చేస్తే పార్టీకి మళ్లీ పూర్వవైభవం తీసుకువచ్చేందుకు తామంతా కృషి చేస్తామన్నారు. తెలంగాణలో పార్టీ సభ్యత్వం అంచనాలకు మించి నమోదయిందని, ప్రజలు స్వచ్ఛందంగా సభ్యత్వాలు తీసుకోవడం గొప్ప విషయమన్నారు. చంద్రబాబునాయుడు-లోకేష్ నాయకత్వంలో, తెలంగాణలో టీడీపీకి పూర్వవైభవం రావడం ఖాయమని షకీలారెడ్డి జోస్యం చెప్పారు.



## పశువులు చనిపోతే 21రోజుల్లోనే బీమా పరిహారం

- చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

**వినుకొండ, మహానాడు:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పశువులు చనిపోతే 21 రోజుల్లోనే పాడి రైతులు, జీవాల పెంపకందారులకు బీమా పరిహారం అందిస్తున్నామని చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రతీ గ్రామానికి రెండు గోకులాలు మంజూరు చేస్తోందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నడిగడ్డలో రాష్ట్ర పశు సంవర్ధక శాఖ, జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశుఆరోగ్య శిబిరాన్ని ఆంజనేయులు ప్రారంభించారు. గోకుల షెడ్లు, బహువార్షిక పశుగ్రాస క్షేత్రాలు, పశు బీమా, పశు కిసాన్ క్రెడిట్ కార్డులు, సంచార పశు ఆరోగ్య సేవా వాహనాలు, లింగ నిర్ధారిత వీర్యం, పిండ మార్పిడి పరిజ్ఞానం తదితర పథకాలపై రైతులకు పశు సంవర్ధకశాఖ అధికారులు, వైద్యులు అవగాహన కల్పించారు. పశు సంపద, పశువులపై ఆదాయాన్ని పెంచడంతో పాటు గొర్రెలు, మేకల పెంపకాన్ని ప్రోత్సహించడం ద్వారా రాష్ట్రంలో మాంసం పరిశ్రమను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం ముందుకెళ్తోందని జీవీ ఆంజనేయులు తెలిపారు.



## భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

- కాటమనేని భాస్కర్‌కు స్థానచలనం
- పంతం నెగ్గించుకున్న మంత్రి నారాయణ
- సీఎం ఎక్స్ అఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీగా సాయిప్రసాద్
- జీఏడీ పొలిటికల్ సెక్రటరీగా ముఖేష్‌కుమార్‌మీనా







**అమరావతి:** ఐపిఎస్‌లను బదిలీ చేసిన ప్రభుత్వం, అదే రోజున భారీ స్థాయిలో ఐపిఎస్‌లను బదిలీ చేసింది. 25 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా ప్రస్తుతం సీఆర్‌డీఏలో ఉన్న సీనియర్ ఐఏఎస్, నిజాయతీపరుడైన అధికారిగా పేరున్న కాటమనేని భాస్కర్‌ను బదిలీ చేయించడం ద్వారా, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ తన పంతం నెగ్గించుకోవడమే ఈ బదిలీలలో విశేషం. కాగా కాటమనేని భాస్కర్‌కు నాలుగునెలల్లో ఇది రెండో బదిలీ. 25 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏపి స్పెషల్ సీఎస్ జి సాయి ప్రసాద్‌ను సిఎం ఎక్స్ అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీగా రీ డిజిగ్నేట్ చేస్తున్నట్లు, జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. హౌసింగ్ డిపార్టమెంట్ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ అజయ్ జైన్‌కు టూరిజం అండ్ కల్చరల్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా అదనపు బాధ్యతలను అప్పగించారు.

ఎక్స్‌అఫీసియో చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్‌కి.. పశు సంవర్ధక, డైరీ, మత్స్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు పేర్కొన్నారు. కె సునీతను పబ్లిక్ ఎంట్రర్‌ప్రైజెస్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీగా, సాధారణ పరిపాలనా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న వాణీ మోహన్‌కు ఆర్కియాలజీ, మ్యూజియం కమీషనర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. పీయూష్ కుమార్‌ను ప్రిన్సిపల్ ఫైనాన్స్ సెక్రటరీగా కొనసాగిస్తూ, ప్లానింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ముఖేష్ కుమార్ మీనాను జీఏడీ పొలిటికల్ సెక్రటరీగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఎస్ సురేష్ కుమార్‌ను ఎంఎ అండ్ యూడి ప్రిన్సిపల్ సెక్రటరీగా బదిలీ చేశారు. సౌరబ్ గౌర్‌ను సివిల్ సప్లైస్ కమిషనర్‌గా నియమించారు. కొన శశిధర్‌ను ఉన్నత విద్య, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యదర్శిగా పూర్తి అదనపు భాద్యతలు అప్పగించారు. కాటమనేని భాస్కర్‌ను ఐటి అండ్ ఎలక్ట్రానిక్స్ కార్యదర్శిగా బదిలీ చేశారు. వీటితోపాటు ఆర్టీజీఎస్, గ్రామ వార్డు సచివాలయాలు కార్యదర్శిగా పూర్తి అదనపు భాద్యతలు అప్పగిస్తున్నట్లు వి.కరుణను సెర్ప్ సిఇవోగా బదిలీ చేశారు. ఎన్ యువ రాజ్‌కు ఐ అండ్ ఐ కార్యదర్శిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఎంఎం నాయక్‌ను సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శిగా బదిలీ చేశారు.ప్రవీణ్ కుమార్‌ను పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శిగా బదిలీ చేశారు. కన్నబాబును సిఆర్డీఏ కమీషనర్‌గా నియమించారు. ఎంవి శేషగిరిబాబును కమిషనర్ లేబర్ డిపార్టమెంట్‌కు బదిలీ చేశారు. ఎస్ సత్యనారాయణను బిసి వెల్ఫేర్, ఈడబ్ల్యూఎస్ సెక్రటరీగా నియమించారు. వాడ్రేవు వినయ్‌చంద్‌ను రివెన్యూ శాఖ కార్యదర్శిగా బదిలీ చేశారు. జి వీరపాండ్యన్‌ను వైద్యారోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్‌గా, హరినారాయణ్‌ను ఐజి రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్‌కు, పీఎస్ గిరీషాను ఏపీఎంఎస్ఐడీసీ వీసీ అండ్ ఎండిగా, పి.సంపత్ కుమార్‌ను సిడిఎంఏగా బదిలీ చేశారు. వి అభిషేక్‌ను పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్‌గా బాధ్యతలు అప్పగించారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 21, జనవరి 2025 ||



# ఏపీ ఫార్మా రంగంలో స్విస్ పెట్టుబడులకు సహకరించండి

- **స్విస్ అంబాసిడర్ మృదుల్ కుమార్‌తో సీఎంతో కలిసి మంత్రి లోకేష్ బృందం భేటీ**



**జ్యూరిచ్/దావోస్:** స్విట్జర్లాండ్‌లో ఫార్మా పరిశ్రమ వంద బిలియన్ డాలర్లకు పైగా విలువ కలిగి ఉంది, నోవార్టిస్, రోచె, లోన్జా, ఆల్కాన్ వంటి ఔషధ దిగ్గజ కంపెనీల యూనిట్లను ఏపీలో ఏర్పాటుచేసేందుకు మీవంతు సహకారం అందించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. జ్యూరిచ్ లోని హిల్టన్ హోటల్‌లో స్విట్జర్లాండ్ లోని భారత రాయబారి మృదుల్ కుమార్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు.

ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ... స్విట్జర్లాండ్‌లోని ఇంజినీరింగ్, ఐటీ, ఫార్మాస్యూటికల్స్, పారామెడికల్ రంగాల్లో 27,300 మంది భారతీయులు పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విదేశీ పెట్టుబడులకు పూర్తి అనుకూలంగా ఉంది. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ విధానాలతో నూతన పారిశ్రామిక పాలసీలను ప్రకటించారు. మ్యానుఫ్యాక్చరింగ్, టెక్స్ టైల్స్, మిషనరీ, హార్డ్ వేర్ అండ్ ఎలక్ట్రానిక్స్, రైల్ కాంపోనెంట్ మ్యానుఫ్యాక్చరింగ్, ఫార్మా స్యూటికల్స్, వైద్య పరికరాల తయారీ పరిశ్రమల్లో విదేశీ పెట్టుబడులకు పలు ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలు అందిస్తున్నాం.

ఏపీలో స్కిల్ యూనివర్సిటీ, ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నాం. ఇందుకు ఏపీ- స్విట్జర్లాండ్ వర్సిటీల నడుమ పరస్పర సహకారాన్ని కోరుకుంటున్నాం. స్విస్ లో యూనివర్సిటీ ఆఫ్ జ్యూరిచ్, యూనివర్సిటీ ఆఫ్ బాసెల్, యూనివర్సిటీ ఆఫ్ బెర్న్, యూనివర్సిటీ ఆఫ్ జెనీవా వంటి ప్రఖ్యాత వర్సిటీలు ఉన్నాయి. వివిధ రంగాల్లో నిపుణుల సేవల కోసం స్విట్జర్లాండ్ వర్క్ ఫ్రం హోం అవకాశాలను కల్పిస్తోంది. కాస్ట్ ఎఫిషియన్సీ, టెక్నికల్ స్కిల్ గ్యాప్ ను తగ్గించేందుకు ఏపీలో ప్రత్యేకించి మహిళల ప్రతిభ, నైపుణ్యాలను వినియోగించుకునే అవకాశం ఉంది. ఇందుకు మీవంతు సహాయ, సహకారాలను అందించాలని మంత్రి లోకేష్ కోరారు.

స్విస్ రాయబారి మృదుల్ కుమార్ మాట్లాడుతూ... ప్రస్తుతం స్విట్జర్లాండ్ కు చెందిన 350కి పైగా కంపెనీలు భారత్ లో తమ యూనిట్లను ఏర్పాటు చేశాయని చెప్పారు. ఇందులో నెస్లే, ఏబీబీ, నోవార్టిస్, యూబీఎస్, క్రెడిట్ సూస్, హోసి ఒర్లికాన్, ఎస్టీ మైక్రో ఎలక్ట్రానిక్స్, క్యూన్ ప్లస్ నగెల్, ఫెయిన్ టూల్ వంటి కంపెనీలు ఉన్నాయని తెలిపారు. భారత్ లోని స్విస్ కంపెనీల ద్వారా 1.3 లక్షల మంది ఉద్యోగావకాశాలు లభించినట్లు చెప్పారు. అలాగే భారత్ కు చెందిన టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్ సీఎల్, మహీంద్రా వంటి కంపెనీలు, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ సంస్థలు స్విట్జర్లాండ్ లో తమ యూనిట్లను ఏర్పాటు చేశాయని, స్విట్జర్లాండ్ ఎఫ్ డిఐలలో భారత్ కంపెనీల వాటా 4.36 శాతంగా ఉందని తెలిపారు.

భారత్ లో 2020-21లో 7.3 శాతంగా ఉన్న స్విస్ ఎఫ్ డిఐలు... కరోనా, ఇతర కారణాల వల్ల 2023-24 సంవత్సరానికి 1.14శాతానికి తగ్గిపోయాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లో స్విస్ కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి తమవంతు సహకారాన్ని అందిస్తానని మృదుల్ కుమార్ తెలిపారు. ఈ భేటీలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర పరిశ్రమల మంత్రి టీజీ భరత్, ఏపీఈడీబీ సీఈవో సాయికాంత్ వర్మ పాల్గొన్నారు.

# రేవంత్.. 1,40,000 కోట్లు అప్పు చేసి ఏం పీకినవ్?

**మొదటి పేజీ తరువాయి..**

అప్పుచెప్పినప్పుడు మన రాష్ట్రానికి ఉన్న అప్పు 72 వేల కోట్ల రూపాయలు. రాష్ట్ర తలసరి ఆదాయం ఒక లక్ష 14 వేల రూపాయలు, 369 కోట్ల రెవెన్యూ మిగులు ఉండేది. బీఆర్ఎస్ అధికారం నుంచి దిగిపోయే సమయానికి తెలంగాణ తలసరి ఆదాయం మూడు లక్షల 56 వేల రూపాయలు . 5944 కోట్ల రూపాయల రెవిన్యూ సర్ ప్లస్ రాష్ట్రంగా తెలంగాణను కేసీఆర్ గారు మార్చారు. మూడు లక్షల కోట్ల బడ్జెట్‌తో కాంగ్రెస్ వాళ్లకు రాష్ట్రాన్ని అప్పగించాం.

ఒకప్పుడు ఉద్యోగ విరమణ సమయంలో ఇల్లు కావాలను కునేవారు. కానీ ఇప్పుడు ఉద్యోగం లో చేరే సమయానికే ఇల్లు ఉండాలని కోరుకుంటున్నారు. సమాజంలో వచ్చిన మార్పు ఇది. 2014 నుంచి 2023 వరకు పాత బకాయిలు కట్టుకుంట, ఇంటింటికి మంచి నీళ్లు ఇచ్చుకుంటూ, కరెంటు సమస్య పరిష్కరించుకొని, రైతుబంధు, రుణమాఫీ రూపంలో రైతుల ఖాతాల్లో లక్ష కోట్లు వేసుకుంటూ, ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టుకుంట, చెరువులను బాగు చేసుకుంట, ఊర్లను బాగు చేసుకుంట, తెలంగాణ ప్రజలను కడుపులో పెట్టుకొని చూసుకుంటూ కేసీఆర్ గారు చేసిన అప్పు నాలుగు లక్షల 17 వేల కోట్లు అంటే సంవత్సరానికి 40 వేల కోట్ల రూపాయలు. ఇది అప్పు కాదు పెట్టుబడి

అప్పుచేసి నల్గొండ జిల్లా దామరచర్లలో 4 వేల మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని కట్టాం. దాన్ని అప్పు అంటారా? పెట్టుబడి అంటారా ? అది భవిష్యత్తు మీద పెట్టిన పెట్టుబడి. కరెంటు లేకపోతే పారిశ్రామిక రంగం ఎలా నడుస్తుంది? కార్మికులకు ఉపాధి ఎలా దొరుకుతుంది? తెలంగాణ భవిష్యత్తుకు అవసరం ఉన్న ఒక్కొక్క దాన్ని కేసీఆర్ నిర్మించారు. కాళేశ్వరం కావచ్చు , పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కావచ్చు, సీతారామ ప్రాజెక్టు కావచ్చు ,దామెర చర్ల విద్యుత్ కేంద్రం కావచ్చు, యాదాద్రి గుడి కావచ్చు, 33 జిల్లాల్లో 33 మెడికల్ కాలేజీలు కావచ్చు ,2600 రైతు వేదికలు కావచ్చు, లక్ష కోట్ల రూపాయలు రైతులకు ఖాతాల్లో వేయడం తెలంగాణ ప్రజల భవిష్యత్తు కోసం భావితరాల భవిష్యత్తు కోసం కేసీఆర్ పెట్టుబడి పెట్టిండు

8000 మంది రిటైర్డ్ ఉద్యోగులకు ఇప్పటిదాకా రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాలేదు. పెన్షన్లు రావడం లేదు. కోర్టుకు పోతున్నవారికి రిలీఫ్స్ దొరుకు తుంది. ఐదు డిఏలు ఉంటే ఒకటే ఇచ్చిండు. పిఆర్సి దిక్కు చూడలేదు. జీతాలు ఇచ్చుడే ఎక్కువ అని మాట్లాడుతున్నారు. ఆనాడు కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చినప్పుడు బడ్జెట్ ఎంత ? ఆనాడు అప్పు ఎంత ? ఆస్తులు ఎన్ని ? సంవత్సరానికి 40 వేల కోట్ల అప్పుచేసి కెసిఆర్ ఎన్నో పనులను పథకాలను ప్రాజెక్టులను చేసిండు. ఆరు నెలల నుంచి ఆర్పి లకు జీతాలు దిక్కులేవు. మున్సిపల్ కార్మికులకు నాలుగు నెలల నుంచి జీతాలు లేవు. అయినా ముఖ్యమంత్రి ఫస్ట్ తారీకు జీతాలు ఇస్తుందని అబద్ధాలు చెబుతున్నాడు.

గిగ్ వర్కర్ల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తానని రాహుల్ గాంధీతో హామీ ఇప్పించారు. కానీ ఇప్పటిదాకా దాని గురించి అతీ గతీ లేదు. ఆటో డ్రైవర్ల కోసం ఆటో సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి. ఇది తెలంగాణ భవన్ కాదు తెలంగాణ జనతా గ్యారేజ్.

2004లో కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా బీడీ కార్మికులకు దేశవ్యాప్తంగా వేలాది ఇండ్లను కార్మిక కేసీఆర్ మంజూరు చేశారు అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 2005వ సంవత్సరంలోనే కార్మిక శాఖ మంత్రిగా నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఒప్పించి అర్జున్ సైన్ గుప్తా అనే ఆర్థికవేత్త ఆధ్వర్యంలో కమిటీ వేసి ప్రొఫెసర్ జయశంకర్ సార్ ని అందులో మెంబర్ గా చేసి ఒక నివేదిక తయారుచేయించారు. ఒక్క జిహెచ్ఎంసిలోనే సఫాయి కార్మికులకు మూడుసార్లు జీతం పెంచిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కరే. ఆనాటి పాల కులు అంగన్వాడీ టీచర్లను గుర్రాలతో తొక్కిస్తే కేసీఆర్ అదే అంగన్వాడీ టీచర్లకు 4500 ఉన్న జీతాన్ని 13,650కి పెంచారు. మినీ అంగన్వాడి టీచర్లకు 2200గా ఉన్న జీతాన్ని 7800 చేశారు. మూడున్నర లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు దాదాపు 12 లక్షల మంది ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు పిఆర్సిని వర్తింప చేసిన ఒకే ఒక్క ప్రభుత్వం భారత దేశంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమే

ఇప్పటివరకు దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పిఆర్సి వర్తింప చేయలేదు. ఒక కేసీఆర్ వచ్చినంకనే అది ఆనవాయితీగా మారింది. రేపు కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ఇవ్వక తప్పదు.

# ఇక వాట్సాప్ పాలన

**మొదటి పేజీ తరువాయి..**

పొందే సేవలు కల్పించే ప్రక్రియపైన సోమవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు పౌరులకు మరింత సులభతరం చేయాలనే సదాశయంతో ముఖ్యమంత్రి వాట్సాప్ గవర్నెన్స్ సదుపాయాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంకల్పించారన్నారు.

ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన ఆర్టీజీఎస్ అధికారులను సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. వాట్సాప్ గవర్నెన్స్‌లో భాగంగా జనన మరణ ధృవీకరణ పత్రాల సేవలు కల్పించడమనేది కీలకమైందని, దీనికి సంబంధించిన పనులు త్వరితగతిన చేపట్టాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ సేవలను పగడ్బందీగా ప్రజలకు అందిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. తెనాలీలో ముందుగా దీన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించాలని సూచించారు.

అక్కడ క్షేత్రస్థాయిలో ఎదురయ్యే ఇబ్బందులు, సాంకేతికంగా ఎదు రయ్యే ఇబ్బందులను సునిశితంగా పరిశీలించి అధ్యయనం చేసి తదనుగుణంగా ఈ వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని సూచిం చారు. దీనికి కావాల్సిన అన్ని విధాల సహకారాన్ని పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖ, పురపాలక శాఖలు ఆర్టీజీఎస్ అధికారులకు అందించాలని సూచించారు.


ఆర్టీజీ శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్‌ను అమలు చేయడానికి కావాల్సిన ఏర్పాట్లన్నీ ఆర్టీజీఎస్ సిద్ధం చేసిందన్నారు. జనన మరణ ధృవీకరణ పత్రాలు వాట్సాప్ ద్వారా జారీ చేసే ప్రక్రియ కూడా క్షేత్రస్థాయిలో ఎలాంటి లోపాలకు తావివ్వకుండా చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆర్టీజీఎస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ ఈ నెలలోనే తెనాలీ మండలంలోని మొత్తం పంచాయతీల్లో, తెనాలీ పురపాలక సంఘంలో వాట్సాప్ ద్వారా జనన మరణ ధృవీకరణ పత్రాల జారీకి సంబంధించిన సాంకేతిక ప్రక్రియను ప్రయోగాత్మకంగా పరిశీలించి చూస్తామన్నారు.

వాట్సాప్ ద్వారా ఈ సర్టిఫికెట్ల జారీ కొరకు ఆర్టీజీఎస్ ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ పేరిట ఒక పోర్టల్‌ను రూపొందించామన్నారు. ఇందులో జనన మరణ నమోదు డేటా మొత్తం అనుసంధానం చేస్తున్నామని తెలిపారు. డాటా లేక్ ఏర్పాటు పనులు కూడా చురుగ్గా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒకసారి జనన, మరణ ధృవీకరణ పత్రం జనరేట్ అయితే ఆ వెంటనే సంబంధిత పౌరుల వాట్సాప్‌కు సందేశం పంపడంతో పాటు, ఆ వెంటనే వాట్సాప్ ద్వారానే ఈ పత్రాలు డౌనులోడు చేసుకునే సదుపాయం కూడా కల్పిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, పురపాలక శాఖ కార్యదర్శి కె. కన్నబాబు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఎ. సూర్యకుమారి, పంచాయతీరాజ్ శాఖ సంచాలకులు కృష్ణ తేజ, గ్రామవార్డు సచివాలయ శాఖ సంచాలకులు శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మకోటలో పెద్దపులి సంచారం

**పల్నాడు జిల్లా:** రెంటచింతల మండలంలోని తుమ్మకోట గ్రామ సమీపంలోని అడవిలో పెద్ద పులి సంచరించడంతో పశువుల కాపరి గ్రామస్తులకు తెలిపారు. ఆదివారం ఆవులు తోలుకొని అడవిలోకి వెళు న్న సమయంలో కం దినాగమ్మకుంట పైభాగంలో నెమలిశెల వద్ద పెద్ద పులి ప్రత్యక్ష మవడమే కాకుండా ఆవుల మందపై దాడి చేసింది. గోవులు పరారవగా ఆవు దూడ పులి నోట చిక్కింది. గమనించిన పశువుల కాపరి బాలునాయక్ గ్రామంలోకి పరారై గ్రామస్తులకు సమాచారం చేరవేశాడు.

మండలంలో పెద్ద పులి సంచరించడం, ఆవును భక్షించడం ఇదే మొదటిసారి. ఈ ఘటనా స్థలానికి సమీపంలో కృష్ణానది, అడవి ఉంది. తుమ్మకోట వీఆర్వో నరసింహారావు పులి సంచారం విషయాన్ని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ విజయనిర్మల, సెక్షన్ ఆఫీసర్ వెంకట్రావు దృష్టికి తీసుకెళ్లారు. సోమవారం పులి సంచరించిన ప్రదేశాన్ని పరిశీలించి పాదముద్రలు, ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేస్తామని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ విజయనిర్మల తెలిపారు.



# రూ.11,440 కోట్లతో ఎన్నికల హామీ నెరవేర్చాం

- **వెంటిలేటర్ మీద ఉన్న ప్లాంట్‌కు కేంద్ర ప్యాకేజీ జీవం**
- **గత ఐదేళ్లలో ప్లాంట్‌ను ఎలా అమ్మాలి? వాటాలు ఎలా పంచుకోవాలి?**
- **ఈ ఆలోచనల్లో గత పాలకులు నిమగ్నమయ్యారు**
- **టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ విమర్శ**



**విశాఖపట్నం, మహానాడు:** వైసీపీ ప్రభుత్వ దోపిడీ విధానాలకు బలై వెంటిలేటర్ దశకు చేరుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11,440 కోట్లతో జీవం పోసిన ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలకు, రాష్ట్ర భారతీయ జనతా పార్టీ(బీజేపీ) నేతలకు తెలుగుదేశం పార్టీ(టీడీపీ) రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు కృతజ్ఞతలు తెలిపారు. విశాఖలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీడీపీ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. కేంద్రం 11,440 కోట్ల ఆర్థికసాయాన్ని అందించిన నేపథ్యంలో కీలకపాత్ర పోషించిన టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి కూడా ప్రత్యేక ధన్యవాదాలు. ప్రధాని నరేంద్రమోడీ, బీజేపీ నాయకత్వానికి కృతజ్ఞతలు... విశాఖ స్టీల్ ప్లాంట్ ఉత్తరాంధ్ర ప్రజలకు సెంటిమెంట్... దీన్ని గౌరవించి సహకారం అందించిన కేంద్ర ఉక్కు పరిశ్రమలశాఖ మంత్రి కుమార్ స్వామి, సహాయ మంత్రి శ్రీనివాసవర్మ, నిర్మలా సీతారామన్, పురందేశ్వరీలు తమ సహాయ సహకారాలు అందించారు. ఉత్తరాంధ్రకు చెందిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు. విశాఖ ఎంపీ శ్రీ భరత్ అందరినీ సమన్వయం చేస్తూ, విశాఖ ఉక్కును కాపాడేందుకు శ్రమించారు.

కూటమి ప్రభుత్వం సమిష్టి కృషితో విశాఖ ఉక్కు పరిరక్షణ సాధ్య మైంది. కొనఊపిరితో ఉన్న విశాఖ ఉక్కును కాపాడుకున్నాం. ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలు, నిర్వాసితుల మనోభావాలు, కార్మికుల కష్టాలను అర్థం చేసుకుని అందరం సమిష్టి కృషితో విశాఖ ఉక్కును కాపాడు కోగలిగాం. కేంద్రానికి మరోసారి కృతజ్ఞతలు. 1998లో ప్లాంట్ ను బీఏఎఫ్ఆర్‌కి రిఫర్ చేసిన సమయంలో ప్లాంట్ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పరిస్థితులు ఉన్నాయి. ప్లాంటులోని అన్ని శాఖలను సమన్వయం చేయడం, ఆర్థిక పరిస్థితులను అధిగమించడం కోసం అప్పటి ప్రధాని వాజ్ పేయిని ఒప్పించి, ఈక్విటీ షేర్ క్రింద కన్వర్ట్ చేసి రూ.1,333కోట్లు తీసుకొచ్చారు. ఆ సమయంలో యాజమాన్యం, కార్మికుల సమిష్టి కృషితో ప్లాంటును లాభాల బాటలో నడిపించుకునేం దుకు మార్గం ఏర్పడింది.

రిజర్వ్ క్యాపిటల్ కూడా సుమారు రూ.10వేల కోట్లకు వెళ్లిపోయింది. ఆ సమయంలో ఉత్పత్తి సామర్థ్యాన్ని 3.3 మిలియన్ టన్నుల నుండి 7.3 మిలియన్ టన్నులకు పెంచేందుకు లోన్లు తీసుకొచ్చి పనులు చేశారు. ఆ సమయంలో వచ్చిన కొన్ని విపత్తులు, నిర్వహణ లోపాలు, కార్మికులు, యాజమాన్యానికి మధ్య సమన్వయ లోపంతో మరోసారి విశాఖ ఉక్కు కర్మాగారం నష్టాల్లోకి వెళ్లిపోయింది. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసమయానికి ప్లాంట్ రన్నింగ్ కెపాసిటీ 25శాతం మాత్రమే ఉంది. 25శాతం కెపాసిటీకి తగ్గిపోవడం వల్ల ప్లాంటు నిర్వహణ విషయంలో ఆర్థికభారం అధికమైంది. నష్టాల బాటలోకి వెళ్లిపోయింది. ఇలాంటి పరిస్థితిలో సుమారు రూ.1650కోట్లతో దానిని 75శాతం కెపాసిటీకి పెంచి, వెంటిలేటర్ పరిస్థితిలో నుండి లాభాల బాటలో పెట్టడానికి కూటమి ప్రభుత్వం కృషి చేసింది.

ప్లాంటు కెపాసిటీ మొత్తాన్ని వినియోగించుకుంటేనే ప్లాంటు లాభాల బాటలో వెళుతుందని కేంద్రం గుర్తించి సహకరిస్తోంది. విశాఖ స్టీల్ పై కేంద్రానికి నమ్మకం వచ్చింది, విశాఖ ప్రజల సెంటిమెంట్ ను గౌరవించారు, గుర్తించారు, నాయకులు, కార్మికుల పోరాటాలు, నిర్వాసితుల ఆలోచనలకు అనుగుణంగా కేంద్రం రూ.11,440 కోట్లను విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి ఇచ్చింది. ఈ ప్యాకేజీని కేంద్రం ప్రకటించే ముందు ముఖ్యమంత్రి, నాయకులు ప్లాంటు పూర్తి సామర్థ్యంతో రెండు సంవత్సరాలు పనిచేస్తే దీన్ని సెయిల్ లో విలీనం చేయడానికి అవకాశం ఉందని అన్నారు. మా బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాం... ఇకపై యాజమాన్యం, కార్మికులు ప్లాంటును పూర్తి సామర్థ్యంతో నిర్వహించే బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని శ్రీనివాస్ అన్నారు.

విశాఖ ఉక్కుకు వచ్చిన డబ్బులు ప్రజా ధనం... భవిష్యత్తు తరాలకు ఉద్యోగావకాశాలు పెంచాలనే ఉద్దేశంతో విశాఖ స్టీల్ ప్లాంటుకు కేంద్రం సహకరిస్తోంది. ప్లాంటును పరిరక్షించే బాధ్యతను మేం తీసుకుంటాం.... బాబు ఉంటేనే ప్లాంటు ఉంటుంది.....ఈ విషయాన్ని ప్రజలు గమనించాలి. కార్మికులు, యాజమాన్యం సమిష్టి కృషితో ముందుకు వెళ్లాలని కోరుతున్నాను. 0.5 మిలియన్ టన్నుల కెపాసిటీ ఉన్న ప్లాంటుకే రూ.15వేల కోట్లు ఇచ్చారని కొందరు విమర్శిస్తున్నారు. ప్లాంటు రేటెడ్ కెపాసిటీకి అనుగుణంగా ప్లాంటును నిర్వహిస్తే మంచి ఫలితాలు వస్తాయి.

విశాఖ ఉక్కు కోసం టీడీపీలో రెండు తరాలు కృషి చేశాయి. చేస్తున్నాయి... విశాఖ ఉక్కు కోసం నేను, గంటా శ్రీనివాసరావు, ఉత్తరాంధ్ర టీడీపీ నేతలంతా చిత్తశుద్ధితో గత ఐదేళ్లలో పోరాటాలు చేశాం. అధికారంలోకి వచ్చాక సమిష్టి కృషితో విశాఖ ఉక్కును పరిరక్షించాం. విశాఖ ఉక్కు విషయంలో వైసీపీ నేతలు పిచ్చి వ్యాఖ్యలు చేయడం మానుకోవాలి.... ప్రజలు నవ్వుతున్నారని గ్రహించాలని పల్లా శ్రీనివాస్ అన్నారు.

# పెద్దిరెడ్డి అనర్హత కేసు.. రెవెన్యూ శాఖకు నోటీసులు

- **ప్రభుత్వాన్ని ప్రతివాదిగా చేర్చాలని పిటిషనర్ వాదన**
- **ఫిబ్రవరి 3కి వాయిదా వేసిన హైకోర్టు**



**పుంగనూరు:** ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి పై హైకోర్టులో దాఖలైన అనర్హత పిటిషన్ కీలక దశకు చేరుకుంది.. దీనిలో ప్రభుత్వ వైఖరి ఏమిటనేది తేలిపోనుంది. దాదాపు 140కి పైగా భూములను ఆస్తులుగా అఫిడవిట్‌లో చూపించని విషయాన్ని, ఆధారాలతో సహా కోర్టులో పిటిషన్ దాఖలైన సంగతి తెలిసిందే.. బీసీవై పార్టీ అధినేత, పుంగనూరు బీసీవై అభ్యర్థి బోడె రామచంద్ర యాదవ్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఇప్పటికే 14 వాయిదాలు ముగిసాయి. కోర్టు నుండి నోటీసులు వెళ్ళిన ప్పటికీ, ఈ నియోజకవర్గంలో పోటీ చేసిన టీడీపీ సహా ఇతర అభ్యర్థులు ఎవరూ దీనిలో ఇంప్లీడ్ అవ్వలేదు

### రెవెన్యూ శాఖకు నోటీసులు!?

ఈ కేసులో పెద్దిరెడ్డి భూముల వ్యవహారమే కీలకం. ఈ భూములపై పిటిషనర్ అన్ని రకాల ఆధారాలు కోర్టుకి అందించినప్పటికీ, వాటిని రెవెన్యూ శాఖ ధ్రువీకరించాల్సి ఉంది. అందుకే ఈ కేసులో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శిని ప్రతివాదిగా చేర్చి నోటీసులు ఇవ్వాలని, పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకి విన్నవించారు. దీనిపై పరిశీలించి ఆదేశాలు ఇస్తామన్న కోర్టు, తదుపరి విచారణను ఫిబ్రవరి 3కి వాయిదా వేశారు.

ఈ ఆస్తులపై ప్రభుత్వం త్వరితగతిన స్పందించి ధ్రువీకరణ ఇస్తే కేసు దాదాపు ముగిసిపోయే అవకాశం ఉంది. పెద్దిరెడ్డి కూడా తప్పించుకునే అవకాశం ఉండదు. ఆ పిటిషన్‌లో పేర్కొన్న భూములు అఫిడవిట్ దాఖలు చేసే సమయానికి పెద్దిరెడ్డి, అతని కుటుంబ సభ్యుల పేర్లపైనే ఉన్నాయనే అంశంపై, ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సి ఉంది.

# మళ్లీ జన్మ ఉంటే తెలుగుబిడ్డగానే పుడతా

**మొదటి పేజీ తరువాయి..**



### నా కోసం మీరు చేసిన పోరాటం మర్చిపోలేను

'ఇన్ని దేశాల్లో తెలుగువారు ఉంటారని నా జీవితంలో ఊహించలేదు. అవకాశాలు అందిపుచ్చుకుని విదేశాలకు వచ్చారు. నన్ను జైలుకు పంపిన సమమంలో మీరు పోరాడిన తీరు నేను చూశాను... ఇన్ని దేశాల్లో తెలుగువారు ఉన్నారా అనిపించింది. 53 రోజుల పాటు నా కోసం మీరు ఉద్యమం చేశారు. రాజకీయాల్లో ఉండటానికి అర్హత లేని వ్యక్తి అధి కారంలో ఉంటే ఏమైందో గత ఐదేళ్లు చూశాం. రాష్ట్రాన్ని గట్టెక్కించడానికి టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పోటీ చేశాయి. ఎన్నికల సమయంలో ప్రపంచంలో ఎక్కడున్నా వచ్చి ఓట్లు వేసి మమ్మల్ని గెలిపించారు.

ఇది నా జీవితంలో మర్చిపోలేను. పౌరులను తయారు చేయడంలో గతంలో చాలా మంది నాయకులు బాధ్యత తీసుకున్నారు. సింగపూర్ ఒక మత్స్య గ్రామం... అలాంటి దేశాన్ని పబ్లిక్ పాలసీలతో అడ్వాన్స్ దేశంగా పాలకులు మార్చారు. ఏపీ అంటే వ్యవసాయం అని మాత్రమే అనుకున్నారు. 1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. 1993లో ఇంటర్నెట్ రెవల్యూషన్ వచ్చింది. 1995లో నేను ముఖ్యమంత్రి అయ్యాను. ఆ సమయంలో ఎవరూ చేయని సాహసం చేశాను. రెండవ తరంలో సంస్కరణలు ప్రారంభించి ఐటీకి ప్రాధాన్యం ఇచ్చా. ఎవరికీ తెలియని సమయంలో ఐటీ గురించి మాట్లాడాను. పిల్లల్ని చదివిస్తే కోట్లు సంపాదిస్తారని చెప్పాను. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడం వల్ల



తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం దేశంలో అందరికంటే ఎక్కువ ఉంది. దీనికి కారణం నాడు నేను వేసిన పునాది.

### ఉద్యోగాలిచ్చే స్థాయికి తెలుగుజాతి ఎదగాలి

'మనవాళ్లు ఉద్యోగాలు చేయడం కాదు... ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ఎప్పుడూ చెప్పేవాణ్ని. రెండవ తరంలో ఎంట్రప్రెన్యూర్‌కు ఆనాడు పునాది వేశానని గర్వంగా చెప్తున్నా. ఆడపిల్లలను చదివించాలని, వివక్ష చూపించొద్దని చెప్పా. కాలేజీ సీట్లలో, ఉద్యోగాల్లో 33 శాతం ఆడబిడ్డలకు రిజర్వేషన్లు పెట్టాను. ఏ ఐటీ కంపెనీకి వెళ్లినా ఇప్పుడు అమ్మాయిలు ఎక్కువగా కనబడుతున్నారు. ఇప్పుడు అన్ని దేశాల్లో జనాభా సమస్య వచ్చింది. జపాన్ లాంటి దేశం ఇండియా నుంచి మ్యాన్ పవర్ కావాలని మొదటిసారి అడుగుతోంది.

సరైన సమయంలో నిర్ణయం తీసుకోకపోతే సంపద సృష్టించినా, టెక్నాలజీ ఉన్నా ఎవరు అనుభవిస్తారు.? 2047 నాటికి భారత్ ఆర్థికంగా ప్రపంచంలో మొదటి, రెండవ స్థానాల్లో ఉంటాం. 2 కోట్ల మంది తెలుగువాళ్లు ప్రపంచ దేశాలకు వెళ్తే దున్నేస్తారు. మీరు ఇక్కడే ఉండండి... మరింత విస్తరించండి. అభివృద్ధి చేయాలంటే దగ్గరే ఉండాల్సిన పనిలేదు... ఫోన్ ద్వారా కూడా అవుతుంది. తెలుగువారు ప్రపంచమంతా ఉండాలి.... కర్మభూమిని పట్టించుకోవాలి... జన్మభూమికి అవకాశాలు కల్పించాలి. ఈ రెండింటినీ సమాంతరంగా తీసుకెళ్లాలి.' అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

### వర్క్‌ఫ్రం హెూమ్ హబ్‌గా ఏపీ

'ఎవరు ఏ రంగంలో రాణించాలన్నా ఆర్థికంగా ఇబ్బందులు ఉండకూడదు. రాజకీయాల్లో ఉండి డబ్బులు సంపాదిస్తే ఎప్పటికీ గౌరవం రాదు. కుటుంబం రాజకీయాలపై ఆధారపడకూడదని ఒకటి రెండుసార్లు విఫలం అయినా హెరిటేజ్ స్థాపించి గౌరవంగా ఉన్నాం. నేను రాజకీయం చేస్తే నా సతీమణి వ్యాపారం చూస్తుంది. లోకేష్ కూడా రాజకీయాలు చేస్తుంటే బ్రాహ్మణి వ్యాపారాలు చూస్తున్నారు. సంపద సృష్టించడం కష్టం కాదు. 2047 నాటికి నెంబర్ గా తెలుగుజాతి ఉండాలనేదే నా సంకల్పం. వ్యవసాయం, కూలీ కుటుంబాల నుంచి వచ్చాం. ప్రపంచలో ఎక్కడికెళ్లినా రాణిస్తున్నాం. ఉక్రెయిన్‌లో యుద్ధం ప్రకటిస్తే ఏం చేయాలో ఆలోచించి మన వాళ్లను కాపాడుకోగలిగాం. మనం వచ్చిన మార్గాన్ని ఎప్పుడూ మర్చిపోకూడదు. ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీల కోసం నాడు ఫైళ్లు పట్టుకుని తిరిగాను... కారణం మన వాళ్ళ భవిష్యత్తు కోసం.

### సుస్థిర ప్రభుత్వంతో అభివృద్ధి

'నాడు బిల్ గేట్స్‌ను నేను కలవాలంటే కుదరదని చెప్పారు. ఐదు నిమిషాలు సమయం కావాలని వెళ్లాను. కానీ నేను చెప్పింది వింటూ నలభై నిమిషాల సమయం ఇచ్చారు. నేను ఏమి చేయాలని బిల్‌గేట్స్ అడిగారు... మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌లో పెట్టాలని కోరాను. మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌కు రావడంతో మన తెలుగు బిడ్డ సత్యానాదెళ్ల సీఈఓ అయ్యారు. ప్రతి ఎన్నికల్లో గెలిస్తే రాష్ట్రాన్ని ఎక్కడికో తీసుకెళ్లొచ్చు. కేంద్రంలో మోదీ 3వ సారి పీఎం అయ్యారు. గుజరాత్‌లో బీజేపీ 5వ సారి గెలిచింది. 2004లో కూడా మనం గెలిచి ఉంటే తెలుగు జాతి ఊహకు కూడా అందనంత స్థాయిలో ఉండేది.

కానీ అదృష్టం ఏంటంటే నా తర్వాత వచ్చిన పాలకులు హైటెక్ సిటీ కూల్చలేదు. కానీ ఏపీలో మొన్న వచ్చిన పాలకులతో అమరావతి, పోలవరం అన్నీ పోయాయి. మీ శక్తి పెరిగితే మన తెలుగు సంస్కృతి నిలబడుతుంది. మీరు, మీ పిల్లలు తెలుగులోనూ మాట్లాడాలి. అవకాశాలను వెతికిపట్టి ఏపీని వర్క్ ఫ్రం హెూమ్ హబ్ గా చేయాలన్నది నా కోరిక. మహిళలు ఇంటి పనులు చూసుకుంటూనే ఐదారు గంటలు పని చేస్తే డబ్బులు సంపాదించవచ్చు. ఏఐని అందరూ అడాప్ట్ చేసు కోవాలి. విద్యుత్ రంగంలో ఊహించని పరిణామాలు రాబోతున్నాయి. గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా ఏపీ తయారవుతుంది. మీరు ఏపీ అభివృద్ధిలో భాగం కావాలి. నేను ఒక్క ఏపీ అభివృద్ధి గురించి మాత్రమే మాట్లాడటం లేదు... తెలుగుజాతి అభ్యున్నతి గురించి మాట్లాడుతున్నా. దేశానికి ఏదో చేయాలన్న సంకల్పంతో మోదీ పని చేస్తున్నారు. వికసిత్ భారత్ 2047తో కేంద్రం ముందుకెళ్తే... స్వర్ణాంధ్ర విజన్ 2047తో మనం ముందుకెళు తున్నాం. మీకున్న నాలెడ్జ్‌తో నాకు సలహాలు ఇస్తే స్వీకరిస్తా. మీరు చూపించే ప్రేమ నా జీవితంలో మర్చిపోలేను. మీ ఆదరణకు నేను ఎంత చేసిన తక్కువే.' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 21, జనవరి 2025 ||





## గాంధీ తాత చెట్టు సుకృతి జీవితంలో మంచి జ్ఞాపకంలా ఉంటుంది

**- జీనియస్ దర్శకుడు సుకుమార్**

దర్శకుడిగా ప్రపంచస్థాయి గుర్తింపు సాధించిన ప్రముఖ దర్శకుడు సుకుమార్ బండ్రెడ్డి తనయురాలు సుకృతి వేణి బండ్రెడ్డి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'గాంధీ తాత చెట్టు'. పద్మావతి మల్లాది దర్శకురాలు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, గోపీ టాకీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి శ్రీమతి తబితా సుకుమార్ సమర్పకురాలు. నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్, శేష సింధురావు నిర్మాతలు. ఇప్పటికే ఈ చిత్రం పలు అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శింపబడి ఎన్నో అవార్డులు కైవసం చేసుకుంది. ఉత్తమ బాల నటిగా సుకృతి వేణి కూడా పురస్కారం పొందారు.

కాగా ఈ చిత్రాన్ని జనవరి 24న ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి దర్శకుడు జీనియస్ సన్సేషనల్ దర్శకుడు సుకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసమావేశంలో సుకుమార్ మాట్లాడుతూ '' సుకృతికి చిన్నప్పటి నుంచి సింగింగ్ అంటే చాలా ఇష్టం. తనకు నటన మీద పెద్దగా ఆసక్తి లేదు. కానీ దర్శకురాలు పద్మ, నిర్మాతల్లో ఒకరైన సింధు యాక్టింగ్‌కు ఒప్పించారు. ఈ ఇద్దరిది సినిమా విషయంలో ఎంతో పెద్ద జర్నీ. సుకృతి నటిస్తుందని నేను ఎప్పుడూ అనుకోలేదు. నాకు నమ్మకం లేదు. కానీ దర్శకురాలు పద్మని అడిగితే మాత్రం బాగా నటిస్తుంది అని చెప్పేది. మెహమాటానికి సినిమా చేయకు అని చెప్పాను. కానీ సుకృతి యాక్టింగ్ చూసిన తరువాత షాక్ అయ్యాను. అంత బాగా నటించింది.

నా కూతురు ఈ సినిమాలో బాగా చేసింది అని చెప్పడానికి నేను ఏ మాత్రం సందేహించను. ఈ సినిమాను పద్మ, సింధులు ఎంతో కష్టపడి పట్టుదలతో పూర్తిచేశారు. కథ బాగా చెప్పగలిగితే సినిమా బాగా తీయగలరు. దర్శకురాలు కథ బాగా చెప్పింది అదే విధంగా ఈ సినిమా అంతే సూపర్‌గా తెరకెక్కించింది. ఈ సినిమా సుకృతి లైఫ్‌లో ఒక మంచి జ్ఞాపకంలా మిగిలిపోతుంది. సినిమాలో అందరూ బాగా నటించారు. గాంధీ తాత చెట్టులో ఈ రెండూ ఉన్నాయి. తప్పకుండా ఈ చిత్రాన్ని అందరూ ఆదరించాలని కోరుకుంటున్నాను' అన్నారు.



## 'కన్నప్ప'లో అక్షయ్

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' సినిమా భారీ ఎత్తున రూపొందుతోన్న సంగతి తెలిసిందే. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ బ్యానర్లో మోహన్ బాబు భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ప్రతీ సోమవారం కన్నప్ప నుంచి ఒక అప్డేట్ వస్తోంది. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పోస్టర్‌లు, రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సోమవారం శివుడిగా నటించిన అక్షయ్ కుమార్ పాత్రకు సంబంధించిన అప్డేట్ ఇచ్చారు. శివుడిగా అక్షయ్ కుమార్ పాత్ర ఎలా ఉండబోతోందో ఈ పోస్టర్‌తో చూపించారు. శివ తాండవం చేస్తున్నట్టుగా ఈ పోస్టర్‌లో కనిపిస్తోంది. ఇలాంటి ఓ అద్భుతమైన సినిమాలో భాగమైనందుకు ఆనందంగా ఉందని, శివుని ఆశీస్సులతో ఆడియెన్స్ ముందుకు ఏప్రిల్ 25న రాబోతోన్నామంటూ అక్షయ్ కుమార్ తన సోషల్ మీడియాలో రిలీజ్ చేసిన ఈ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. కన్నప్ప చిత్రంలో మోహన్ లాల్, ప్రభాస్, మోహన్ బాబు, శరత్ కుమార్, బ్రహ్మానందం, కాజల్ అగర్వాల్, ప్రీతి ముకుందన్ ఇలా ఎంతో మంది భారీ తారాగణం నటించింది. ఈ సినిమాకు ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఏప్రిల్ 25న ఈ చిత్రాన్ని సమ్మర్ కానుకగా భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు.



## 24న 'హాంగ్ కాంగ్ వారియర్స్'

హాంగ్ కాంగ్ సినీ చరిత్రలో వెయ్యి కోట్లు వసూలు చేసిన సంచలన చిత్రం 'హాంగ్ కాంగ్ వారియర్స్'. లూయిస్ కూ, సమ్మో కామ్-బో హంగ్, రిచీ లీడ్ రోల్స్ నటించిన ఈ యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ కి సోయ్ చీయాంగ్ దర్శకత్వం వహించారు. కిన్-యీ ఔ, తై-లీ చాన్, లి జున్ రైటర్స్. హాంగ్ కాంగ్ లో సంచలన విజయం సాధించిన ఈ చిత్రం జనవరి 24, 2025న తెలుగు, తమిళం, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో రిలీజ్ కానుంది.

హాంగ్ కాంగ్ వారియర్స్ ని తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళ్ లో ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఎన్‌విఆర్ సినిమా గ్రాండ్ గా రిలీజ్ చేస్తోంది. లీడ్ యాక్టర్స్ ఇంటెన్స్ యాక్షన్ మోడ్ లో కనిపించిన రిలీజ్ డేట్ పోస్టర్ చాలా ఎట్రాక్టివ్ గా వుంది.




## ఐడెంటిటీ తెలుగు ట్రైలర్ లాంచ్

అఖిల్ పాల్, అనాస్ ఖాన్ రచన దర్శకత్వంలో రాజు మల్లియాత్, రాయ్ సిజె నిర్మాతలుగా టోవినో థామస్, త్రిష ప్రధాన పాత్రలు పోషిస్తూ వినయ్ రాయ్, మందిర బేడి తదితరులు కీలకపాత్ర పోషిస్తూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం ఐడెంటిటీ. మలయాళంలో విడుదలైన ఈ చిత్రం రెండు వారాలలో 50 కోట్లకు పైగా వసూలు చేసి 2025 లో తొలి హిట్ సినిమాగా నిలిచింది. జేక్స్ బెజోయ్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందించగా అఖిల్ జార్జ్ సినిమాటోగ్రఫీ చేశారు. ఈ చిత్రానికి చామన్ చక్కో ఎడిటింగ్ చేశారు. ఇప్పుడు తెలుగు ప్రేక్షకులకు అత్యంత చెరువుగా మూవీ మాక్స్ శ్రీనివాస్ మామిడాల సమర్పణలో శ్రీ వేదాక్షర మూవీస్ చింతపల్లి రామారావు గారు కలిసి ఈ చిత్రం తెలుగు రాష్ట్రాలలో విడుదల కానుంది. ఈ నెల 24వ తేదిన తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మామిడాల శ్రీనివాస్ మాట్లాడుతూ... "ఐడెంటిటీ చిత్ర ట్రైలర్ లంచ్ కు వచ్చిన అందరికీ ధన్యవాదాలు. ఈ సినిమా తెలుగు ప్రేక్షకుల ముందుకు రావాలి అనే ఉద్దేశంతో తీసుకొచ్చాము. ఈ చిత్రం మలయాళంలో జనవరి 2వ తేదీన విడుదలై ఇప్పటికే 40 కోట్లకు పైగా వసూలు చేసింది. సంక్రాంతి సమయానికి ఇక్కడ సినిమాలు ఉండటంవల్ల అదే సమయంలో విడుదల చేయలేకపోయాము. అందుకే ఈనెల 24వ తేదీన విడుదల చేస్తున్నాము. ఈ చిత్రంలో మన తెలుగువారి కొడుకుని యాక్షన్ కంటెంట్ చాలా బాగుంటుంది. ఇప్పటికే ఈ చిత్రం మలయాళంలో బాగా ప్రేక్షకుల మరణ పొందడంతో తెలుగులో కూడా ఈ చిత్రం అలాగే ఉంటుందని ఎన్నో అంచనాలు ఉన్నాయి" అన్నారు.

## సినీ నటుడు విజయ్ రంగరాజు కన్నుమూత

టాలీవుడ్ లో మరో విషాదం నెలకొంది. సీనియర్ నటుడు విజయ్ రంగరాజు కన్నుమూశారు. చెన్నైలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. వారం క్రితం హైదరాబాద్ లో ఒక సినిమా షూటింగ్ లో ఆయన గాయపడ్డారు. దీంతో చికిత్స కోసం ఆయన చెన్నైకి వెళ్లారు. అక్కడ చికిత్స తీసుకుంటూ గుండెపోటుకు గురై కన్నుమూశారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు సంతాపాన్ని ప్రకటించారు. విలన్ గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, ఫైటర్ గా ఆయన 5 వేలకు పైగా సినిమాల్లో నటించారు. బాలకృష్ణ సూపర్ హిట్ మూవీ 'భైరవద్వీపం' ఆయనకు మంచి బ్రేక్ ఇచ్చింది. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ చిత్రాల్లో కూడా నటించారు. విజయ్ రంగరాజు పుట్టింది పూణెలో. పెరిగింది ముంబైలో. బాలీవుడ్ నటుడు జాకీ ష్రాఫ్, రంగరాజు ఒకే స్కూల్ లో చదువుకున్నారు. ఆ తర్వాత రంగరాజు గుంటూరులో విద్యాభ్యాసం పూర్తి చేశారు.





## అందరినీ ఆకట్టుకునే 'హత్య'- శ్రీవిద్యాబసవ

మహాకాల్ పిక్చర్స్ పతాకంపై ఎస్ ప్రశాంత్ రెడ్డి నిర్మాణంలో శ్రీ విద్యా బసవ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'హత్య'. ఈ చిత్రంలో ధన్య బాలకృష్ణ, పూజా రామచంద్రన్, రవి వర్మ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. జనవరి 24న ఈ చిత్రం గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ సోమవారం నాడు మీడియా ముందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో.. దర్శకురాలు శ్రీవిద్య బసవ మాట్లాడుతూ.. "మధ' చిత్రానికి చాలా కష్టాలు ఎదుర్కొన్నాను. కరోనా వల్ల ఆ సినిమా సక్సెస్‌ను ఎంజాయ్ చేసుకోలేకపోయాను. ప్రశాంత్ వల్ల ఈ హత్య చిత్రం ఈ స్థాయికి వచ్చింది. పెట్టే ప్రతీ పైసాకి బాధ్యత వహించాలని చాలా జాగ్రత్తగా సినిమాను తీశాం. లాభసాటి ప్రాజెక్టుగా హత్యను మల్చాలని అనుకున్నాను. హత్య షూటింగ్ టైంలో మేం చాలా కష్టాల్ని ఎదుర్కొన్నాం. మధ మూవీని చాలా మందికి చూపించి రిలీజ్ చేయమని అడిగాను. కానీ ఇప్పుడు మాత్రం ఎవ్వరినీ అడగలేదు. మా ట్రైలర్ వచ్చాక డిస్ట్రిబ్యూటర్లే వచ్చి మా సినిమాను అడిగారు. మేం సినిమా చూశాం. మాకు నమ్మకం పెరిగింది. ఈ సినిమా పట్ల నేను చాలా గర్వంగా ఉన్నాను. మా టీం కూడా ఈ సినిమాను చూసి ఫుల్ హ్యాపీగా ఉంది. మేం తప్పులు చేస్తూనే ఫిల్మ్ మేకింగ్‌ను నేర్చుకున్నాం. రవి గారు అద్భుతంగా నటించారు. ఆయన పాత్రకు అందరూ కనెక్ట్ అవుతారు. సుధ పాత్రలో ధన్య అందరినీ ఆకట్టుకుంటుంది. ఎంతో ప్రిపేర్ అయి సెట్స్‌కు వస్తుంది. సలీమ కారెక్టర్‌లో పూజ మెప్పిస్తుంది. నేను ఓ మహిళా దర్శకురాలిగా.. మరిన్ని ఉమెన్ సెంట్రిక్ కథలు, క్యారెక్టర్‌లను రాయాలని అనుకుంటున్నాను. మా కెమెరామెన్ అభి సింక్‌లో పని చేస్తాడు. మ్యూజిక్ డైరెక్టర్ నరేష్‌తో నాకు చాలా ఏళ్ల నుంచి పరిచయం ఉంది. నరేష్ అద్భుతమైన సంగీతం ఇచ్చాడు. అనిల్ ఎడిటింగ్ అందరినీ ఆకట్టుకుంటుంది. ఈ సినిమా జనవరి 24న రాబోతోంది. అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. అందరూ చూసి ఎంజాయ్ చేయండి' అని అన్నారు.

## సీక్రెట్ పార్టీలో ఐశ్వర్యరాజేష్

సంక్రాంతి కానుకగా రిలీజ్ అయిన -సంక్రాంతికి వస్తున్నాం చిత్రం భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. వెంకటేష్ చాలా కాలం తర్వాత పడిన సోలో సక్సెస్ ఇది. ఈ సినిమా వెంకటేషన్ 100 కోట్ల క్లబ్‌లో చేర్చింది. ఇంత వరకూ వెంకీకి సోలోగా వంద కోట్ల సినిమా ఒక్కటీ లేదు. తన తరం హీరోలు చిరంజీవి, బాలయ్యలు సెంచరీలు కొడుతుంటే వెంకీ మాత్రం వెనుకబడ్డారు. తాజా హిట్ తో వాళ్ల సరసన వెంకీ చేరిపోయారు. దీంతో చిత్ర యూనిట్ కి వెంకటేస్ ప్రత్యేకంగా ఇంటికి పిలిచి పార్టీ కూడా ఇచ్చారు. ఈ పార్టీలే మహేష్ దంపతులు కూడా పాల్గొన్న సంగతి తెలిసిందే. సక్సెస్ అయింది కాబట్టి నిర్మాత దిల్ రాజు కూడా మంచి పార్టీలు ఇస్తారు. అయితే ఇటీవలే చెన్నైలోనూ విజయోత్సవాన్ని యూనిట్ నిర్వహించింది. ఈ సందర్భంగా అక్కడ టీమ్‌కి స్పెషల్‌గా హీరోయిన్ ఐశ్వర్యా రాజేష్ కూడా పార్టీ ఇచ్చిందన్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం ఈ వార్త నెట్టింట జోరుగా ప్రచారమవుతోంది. ఐశ్వర్య రాజేష్ కెరీర్‌లో తొలి బ్లాక్ బస్టర్ అయిన తెలుగు సినిమా ఇది. ఇంతకు ముందు మూడు నాలుగు సినిమాలు చేసింది కానీ అవేవి పెద్దగా గుర్తింపును తీసుకురాలేదు. ఇందులో వెంకటేష్‌ని భా అంటూ పిలిచి నటిగా వంద మార్కులు కొట్టేసింది. ఆమె పాత్రకి మంచి గుర్తింపు వచ్చింది. ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటుంది. ఐశ్వర్య కెరీర్ లో ఇంతవరకూ ఇలాంటి అప్లాజ్ ఏ చిత్రానికి రాలేదు. అందరికీ నచ్చే కమర్షియాలిటీస్ ఉన్న సినిమా' ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్‌కి పిలిచి మరీ గ్రాండ్ పార్టీ ఇచ్చినట్లు తెలుస్తోంది.





Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144